18వ వసంతంలోకి
నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
చిత్తూరు | తిరుపతి
శుక్రవారం | 20 డిసెంబర్ 2024 | పేజీలు 13

# యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉంది

**కష్టపడితే విజయం మీ సొంతమవుతుంది**
**విజన్‌తో ముందుకెళితే అద్భుతాలు సృష్టించవచ్చు**
**ఐటీ రంగంలోనూ మహిళలు రాణించడం సంతోషకరం**
**నిత్యం ప్రజల గురించి ఆలోచించే చంద్రబాబు నాకు స్ఫూర్తి**
**కుప్పం డిగ్రీ కాలేజీ విద్యార్థులతో నారా భువనేశ్వరి ముఖాముఖి**

**కుప్పం, మేజర్‌న్యూస్:** పట్టుదల, దృఢ సంకల్పం ఉంటే విజయం మన సొంతమవుతుందని, ఒక ప్రణాళిక ప్రకారం కష్టపడితే ఏదైనా సాధించవచ్చని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. మన దేశ భవిష్యత్ యువత చేతిలోనే ఉందన్నారు. కుప్పం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ విద్యార్థులతో గురువారం ముఖాముఖి నిర్వహించారు. అనంతరం విద్యార్థులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడారు. తల్లిదండ్రులు పిల్లల భవిష్యత్ బాగుండాలని ఎంతో కష్టపడి చదివిస్తారని వారి నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత విద్యార్థులపై ఉందని చెప్పారు.



**విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి**

విద్యార్థులను చూస్తుంటే నా కాలేజీ రోజులు గుర్తొస్తున్నాయి. నేను మీ లాగే సరదాగా గడిపాను. కాలేజ్ డేస్ లైఫ్ అంతా గుర్తుంటాయి. నేను చదువుకుంటూ ఉండగా 19ఏళ్లకే పెళ్లి చేశారు.నాకు ఆ వయసులో ఏమీ తెలీదు. నా భర్త చంద్రబాబు నాపై నమ్మకంతో హెరిటేజ్ బాధ్యతలు అప్పగించారు. ఒక చాలెంజ్‌గా తీసుకుని పనిచేశాను.

**విద్యార్థులు బాగా చదివి ఉన్నతస్థానాలకు వెళ్లాలి**

ఆటపాటలే కాదు కెరీర్‌పైనా విద్యార్థులు ప్రత్యేక శ్రద్ధ పెట్టా లి. విజయం ఊరికే ఏమీ రాదు. కష్టపడ కుండా వచ్చేది ఏదీ నిలబడదు. ఎంత హార్డ్ వర్క్ చేస్తే అంత ఉన్నత స్థానాలకు మనం చేరుకోగలం. విజయానికి షార్ట్ కట్ లేదు. విద్యార్థిదశ నుంచే లక్ష్యంతో ముందు కెళితే అద్భుతాలు సృష్టించవచ్చు. నేను నా కుమారుడు లోకేష్‌కి కూడా అదే చెప్పేదాన్ని.

**అన్నిరంగాల్లోనూ మహిళలదే హవా...** ఒకప్పుడు మహిళలు ఇంటికే పరిమితమయ్యేవాళ్లు. తర్వాత పరిస్థితులు మారాయి. అన్ని రంగాల్లోనూ మహిళలు ముందున్నారు. మహిళలు మిగతా 2లో

# విధులకు హాజరు కావడంలో అంతా... నా ఇష్టం



**సచివాలయ వెల్ఫేర్ తీరుపై నిత్యం విమర్శలు**
**ఇష్టముంటే విధులకు వస్తాను ఇష్టం లేకపోతే సెలవు తీసుకుంటాను అయితే ఏంటి ?**
**అడిగినవారిపై ఎస్సీ కేసు అంటూ బెదిరింపులు**
**ఫ్యామిలీ తీరు చెప్పుకుంటూ (పలువురికి) తీవ్ర బెదిరింపులు**

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఎక్కడ లేని విధంగా కోడి కూత కూయక ముందే (వేకువజామున) విధులకు హాజరైనట్లు బయోమెట్రిక్. ఆపై సొంత పనుల్లో నిమగ్నం. గ్రామ సచివాలయంలో ఓ ఉద్యోగి వ్యవహార శైలి. పని సమయంలో పూర్తిస్థాయిలో అందుబాటులో లేక పోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న లబ్ధిదారులు. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఓ ఉన్నతాధికారి సహాయ సహకారం ఉందని చెప్పుకుంటూ విధులకు డుమ్మా కొడు తున్నట్లు ఆరోపణలు. గతంలో కూడా ఈ ఉద్యోగంపై పలు అవినీతి ఆరోపణలు, నిర్లక్ష్యపు విధులు వంటివి ఎదుర్కన్న దాఖలాలు కోకొల్లలు ఉన్నాయని తోటి సహచర సిబ్బంది చర్చించుకుంటున్నారు. వివరాల్లోకెళ్తే ప్రభుత్వ పథకాల ప్రజలకు నేరుగా చేరవేయాలని సహొద్దేశంతో గత ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా గ్రామసచివాలయ వ్యవస్థను తీసుకు వచ్చింది. గ్రామస్థాయిలో, పంచాయతీ స్థాయిలో పేద ప్రజలకు ఎటువంటి సమస్య లేకుండా నిత్యం వారికి అందు బాటులో ఉంటూ ప్రభుత్వ పథకాలు ప్రజలకు నేరుగా చేర వేయాలని గత ప్రభుత్వం ఈ గ్రామ సచివాలయ వ్యవస్థ తీసుకొచ్చింది. గ్రామ స్థాయిలో ప్రజలకు ఎటు వంటి సమస్య లేకుండా నిత్యం వారికి అందుబాటు లో ఉండే విధంగా ప్రభుత్వం అందించే పథకాలు లబ్ధిదారులకు చేరువు చేయాలని ప్రధాన ఉద్దేశ్యం ఈ వ్యవస్థకు శ్రీకారం చుట్టింది. అయితే అటుతన విధులకు, ఇటు లబ్ధిదారులకు అందుబాటులో లేకుండా తూట్లపొడుస్తున్న తీరు రేణిగుంట మండల కేంద్రమైన మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి ఎదురుగా ఉన్న నాల్గవ గ్రామ సచివాలయ వెల్ఫేర్ ఉద్యోగి విధులు విచిత్ర ధోరణతో తలపిస్తున్నాయి. సాధారణంగా ప్రభుత్వ ఉద్యోగులువారి రాకపోకలకు సమయపాలనంటూ పలు నియమ నిబంధనలోనేవి ఉంటాయి. అవి ఉద్యోగులు తప్పనిసరిగా పాటించాలి. కానీ ఇక్కడ ఈ ఉద్యోగి తీరు మాత్రం వేకువ జామున అనధికారికంగా ఉదయం 4:49 సమయంలో (కోడి కూత కూయకముందే) మిగతా 8లో

# రెవెన్యూ సదస్సులకు 686 అర్జీలు: కలెక్టర్



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** గ్రామ, మండల స్థాయిలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పేర్కొన్నారు. గురవారం తొట్టంబేడు మండలం విరుపాక్షాపురం గ్రామం నందు నిర్వహించిన రెవెన్యు సదస్సులలో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డితో కలిసి జిల్లా కలెక్టర్ డా.ఎస్.వెంకటేశ్వర్ పాల్గొన్నారు. కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 6 నుండి ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులకు సంబంధించి గురువారం తిరుపతి జిల్లాలో నిర్వహించిన గ్రామ రెవెన్యూ సదస్సులో రెవెన్యూ, భూ సమస్యలను సులభతరంగా పరిష్కరించుకోవడానికి అనువైన వేదిక రెవెన్యూ సదస్సులు అని ఈ వేదికను మండల గ్రామ స్థాయిలోని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకు జిల్లా వ్యాప్తంగా గురువారం 47 గ్రామ సభలను నిర్వహించారని, ఈ రెవెన్యూ సదస్సులో శ్రీకాళహస్తి శాసనసభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి మాట్లాడుతూ గ్రామ రెవెన్యూ సదస్సు నందు మారుమూల ఉన్న ప్రాంత వాసులకు రెవెన్యూ సదస్సులు ఒక గొప్ప సువర్ణవకాశమని ఈ రెవెన్యూ సదస్సుల ద్వారా భూమి, రెవెన్యూ సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులు, మండల రెవెన్యూ, సచివాలయ, సంబందిత అధికారులు పాల్గొని విజయవంతంగా రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన వివిధ సమస్యలతో కూడిన మిగతా 2లో

# పారిశ్రామిక వేత్తలకు భూమి కేటాయింపు ప్రక్రియకు త్వరితగతిన చర్యలు చేపట్టండి

**చిత్తూరు జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్**

**చిత్తూరు కలెక్టరేట్, మేజర్‌న్యూస్:** జిల్లాలో పరిశ్రమల ఏర్పాటుకు ముందుకు వచ్చే పారిశ్రామికవేత్తలకు భూమి కేటాయింపు ప్రక్రియకు త్వరితగతిన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సుమిత్ కుమార్ ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా సచివాలయంలోని సమావేశం మందిరంలో జిల్లా పరిశ్రమల శాఖ ఆధ్వర్యంలో జిల్లా పరిశ్రమల ఎగుమతుల ప్రమోషన్ కమిటీ సమావేశం జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగింది. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో పరిశ్రమల స్థాపన కొరకు ముందుకు వచ్చే ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు భూమి కేటాయింపు ప్రక్రియను సంబంధిత శాఖలు సమన్వయంతో త్వరగా పూర్తిచేసేలా చర్యలు చేపట్టాలని ఏపీఐఐసీ అధికారులను ఆదేశించారు. పరిశ్రమల స్థాపన ద్వారా ఉపాధి అవకాశా లు మెరుగుపడతాయని ఈ దిశగా అధికారులు పని చేయాలన్నారు. జిల్లాలో 55భారీ పరిశ్రమల ఏర్పాటు తో 18,219 మందికి ఉపాధి అవకాశాలు, 34,700 సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల ద్వారా 1,38,800 మందికి ఉపాధి అవకాశాలు కల్పించడం జరిగిందని, మరో మూడు భారీ పరిశ్రమలు ఏర్పాటుకు చర్యలు చేపడతామన్నారు. 2024 ఏప్రిల్ నుండి ఇప్పటి వరకు సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా 975 అప్లికేషన్స్ అందగా నిర్ణీత గడువు లోపల 943 పరిష్కారం చేశామన్నారు. ప్రధానమంత్రి ఎంప్లాయిమెంట్ జనరేషన్ ప్రోగ్రాంలో మిగతా 2లో



# జిల్లా విపత్తు సహాయ నిధికి శ్రీసిటీ పరిశ్రమల రూ.కోటి విరాళం


5 లో

# రెవెన్యూ సదస్సులకు 686 అర్జీలు

(మొదటిపేజీ తరువాయి)

దరఖాస్తులు అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి చిన్న చిన్న సమస్యలు ఉన్న వాటిని అక్కడికక్కడే పరిష్కరించారన్నారు. సత్యవేడు నియోజకవర్గం శాసన సభ్యులు కోనేటి ఆదిమూలం సత్యవేడు మండలం పెద్ద ఏటివాకం గ్రామ రెవెన్యు సదస్సు నందు పాల్గొని, ఈ నియోజకవర్గంలో చాలావరకు వెనకబడిన వారు, నిరక్ష్యరాసులు ఉన్నారని, వారి యొక్క భూ సమస్యలు పరిష్కరించడం కోసం ప్రభుత్వం ముంచు చూపుతో ఇలాంటి సదస్సులను ఏర్పాటు చేసారని, దీనిని ప్రతిఒక్కరు సద్వినియోగం చేసుకొని సమస్యలను పరిష్కరించు కోవలసినదిగా తెలిపారు. తిరుపతి జిల్లాలో మొదటి రోజు నుండి నేటి వరకు జిల్లావ్యాప్తంగా 8689 అర్జీలు అందాయని నేడు రెవిన్యూ సదస్సుల ద్వారా 686 అర్జీలు వచ్చాయని అందులో అసైన్మెంట్ ఆఫ్ హౌస్ సైట్స్‌పై- 82, అసైన్మెంట్ ఆఫ్ గవర్నమెంట్ ల్యాండ్ పై -97,రీ సర్వే పై-45, ఫాం 22ఎపై-6, క్యాస్ట్ వెరిఫికేషన్- 1, ల్యాండ్ గ్రాబింగ్‌పై-6, ఆర్ ఓ ఆర్ పై - 266, ఇతర విషయాలకు సంబంధించి 149 వచ్చాయని తెలిపారు. ఈరోజు వచ్చిన అర్జీల సమస్యలను కొన్నిటిని అప్పటికప్పుడే పరిష్కరించామని మిగిలిన అర్జీల సమస్య లను కాల పరిమితి లోపల సంబందిత అధికారులు పరిష్కరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# సహాయ పరికరాల పంపిణీ ఏర్పాట్లపై సమీక్ష

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పట్టణంలోని తహసీల్దార్ కార్యాలయంలో దివ్యాంగుల వయోవృద్ధుల సహాయ పరికరాల పంపిణీ కార్యక్రమంపై ఆర్‌డిఓ భావన గురువారంసమీక్ష సమావేశం నిర్వహించారు ఆమెమాట్లాడుతూ దివ్యాంగుల వయోవృద్ధులకు సహాయ జీవన పరికరాల పంపిణీ కొరకు జిల్లా పరిపాలన యంత్రాంగం చిత్తూరు వారి సహకారంతో భారత ప్రభుత్వం కృత్రిమ అవయవాల తయారీ సమస్థఅర్హత మరియు అవసరం కలిగిన దివ్యాంగులను పరీక్షించి ఎంపిక చేసేందుకు ప్రత్యేక శిబిరము ఈనెల 21వ తేదీ బిఆర్ ప్రభుత్వ హైస్కూల్ నందు నిర్వహిస్తారన్నారు ఈ కార్యక్రమం ఏర్పాటుపై సమీక్ష నిర్వహించా మన్నారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రాము, ఎంపీడీఓ లీలా మాధురి ఎంఈఓ చంద్రశేఖర్ కమిషనర్ మధుసూదనాచారి ఆర్ఐ పనింద్ర కుమార్, జగదీష్ సంబంధిత అధికారులు పాల్గొన్నారు

# ముగిసిన గ్రామాల సుస్థిరాభివృద్ధి శిక్షణ తరగతులు

**తడ, మేజర్‌న్యూస్:** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో రెండు రోజులపాటు జరుగుతున్న సుస్థిర అభివృద్ధి ప్రణాళికలపై గురువారం శిక్షణ తరగతులు ముగిశాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బాపట్ల లింక్ ఆఫీసర్ వి వెంకటేశ్వర్లు విచ్చేశారు. తడ ఎంపీడీఓ విజయ కుమార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో తడ ఎంపీపీ కొలివి రఘు రెడ్డి, అన్ని మండలాల సర్పంచులు, సచివాలయం సిబ్బంది, పంచాయతీ సెక్రటరీలు మరియు అన్ని ప్రభుత్వ శాఖ అధికారులు పాల్గొన్నారు.



# రెవెన్యూ సదస్సులతోనే సమస్యలు పరిష్కారం

**పెనుమూరు, మేజర్‌న్యూస్:** రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారమవుతాయని తహశీల్దార్ శ్రావణ్‌కుమార్ తెలిపారు. గురువారం మండలంలోని చార్వగానిపల్లి, సీఎస్ అగ్రహారం గ్రామంలో రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. తహశీల్దార్ శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ ఈ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి అర్జీలను స్వీకరించారు. ముందుగా రెవెన్యూ సదస్సుల ఏర్పాటు చేయడం వల్ల రైతులకు కలిగే ప్రయోజనాల గూర్చి ప్రజలకు అవగాహన కల్పించారు.రెవెన్యూ సదస్సులో రైతుల నుంచి 48 దరఖాస్తులు స్వీకరించామని వాటి పరిష్కారానికి కృషి చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఐలు, సర్వేయర్, విఆర్వోలు, గ్రామ పెద్దలు, రైతులు పాల్గొన్నారు.




# గోకులం షెడ్ల తనిఖీ

**వెదురుకుప్పం, మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం పాడి రైతుల కోసం నిర్మింప తలపెట్టిన గోకులం షెడ్లను గురువారం మండలంలోని పెరుమాళ్ళపల్లి సచివాలయం పరిధిలో ఏపీ డి సునీల్ తనిఖీ చేశారు. చవనాపల్లి గ్రామంలో నిర్మిస్తున్న గోకులం షెడ్‌ను ఆయన తనిఖీ చేశారు. కార్యక్రమంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ అధికారి రవికుమార్, ఏపీవో ఇందు, ఎనర్జీ ఎస్ ఏఈ, రైతులు, సిబ్బంది పాల్గొన్నారు.



# ఘనంగా సంకటహర చతుర్థి హెూమం

**శ్రీకాళహస్తి అర్బన్, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర స్వామి దేవస్థానంలో సంకటహర చతుర్థి సందర్భంగా దేవస్థానం ప్రాంగణంలో ఉన్న అంజింజి గణపతి కన్యమూల గణ పతి సన్నిధానం వద్ద సంకటహర చతుర్థి హెూమాన్ని దేవస్థానం పారోహితులు అర్చకులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం సూపరింటెండెంట్ నాగ భూషణం యాదవ్, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



# యువత చేతిలోనే దేశ భవిష్యత్ ఉంది

(మొదటిపేజీ తరువాయి)

తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదు. ఐటీ రంగంలో కూడా మహిళలు అద్భుతంగా రాణిస్తున్నారు. మగవారితో సమానంగా ప్రతిభ కనబరుస్తున్నారు.

**కుప్పం అభివృద్ధి మా బాధ్యత...** చంద్రబాబు ఎప్పుడూ ప్రజల గురించే ఆలోచిస్తారు. ప్రజలకు సేవ చేయాలని తపిస్తారు. ఇప్పుడు స్వర్ణాంధ్ర-విజన్ 2047 లక్ష్యంతో ముందుకెళుతున్నారు. పేదరికం లేని సమాజమే ఆయన లక్ష్యం. చంద్రబాబుని సొంత బిడ్డగా భావిస్తూ ఆయనపై ప్రేమాభిమానాలు చూపిస్తున్న కుప్పం నియోజకవర్గ ప్రజల రుణం మేము తీర్చుకోలేము. రాబోయే ఐదేళ్లలో కుప్పంను అభివృద్ధిలో దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతామని మాటిస్తున్నానన్నారు. కుప్పం డిగ్రీ కాలేజీ ఆవరణలో ప్లే గ్రౌండ్ ఏర్పాటు చేయాలని విద్యార్థులు కోరగా ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్తానని భువనేశ్వరి హామీ ఇచ్చారు. అనంతరం కాలేజీ ఆవరణలో మొక్కలు నాటారు.ఈ కార్యక్రమంలో టీడీపీ ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్ సహా పలువురు టీడీపీ నేతలు పాల్గొన్నారు.





# పారిశ్రామిక వేత్తలకు భూమి కేటాయింపు ప్రక్రియకు త్వరితగతిన చర్యలు చేపట్టండి

(మొదటిపేజీ తరువాయి)

భాగంగా జిల్లా పరిశ్రమల కేంద్రానికి 71 యూనిట్లు లక్ష్యంగా నిర్దేశించగా లక్ష్యాన్ని అధికమించి 114 యూనిట్లు గ్రౌండ్ చేయడం జరిగిందనన్నారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన కింద అర్హులైన వారికి శిక్షణ కార్యక్రమాలను నిర్వహించే అంశంపై క్షేత్రస్థాయిలో మరింత అవగాహన తీసుకొని రావాలని ఈ పథకంపై అవగాహన పెంచడం మరింత అవసరమని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారిని ఆదేశించారు. పారిశ్రామిక వాడ గంద్రాజుపల్లిలో మౌలిక వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని తెలిపారు. జిల్లాలో ఎంఎస్ఎంఈ సర్వేలో ఇప్పటివరకు 9459 ఎంఎస్ఎంఈ యూనిట్లు సర్వే చేయడం జరిగిందని జిల్లావ్యాప్తంగా అన్ని మండలాలు, మున్సిపాలిటీలలో సర్వే చేపట్టడం జరుగుతున్నదని పరిశ్రమల శాఖ ఏడి కలెక్టర్ కు వివరించారు. ఈ సమావేశంలో జిల్లా పరిశ్రమల కేంద్రం ఏడి వెంకట్ రెడ్డి, జోనల్ మేనేజర్ ఏపీఐఐసీ సుబ్బారావు, ఎల్‌డిఎం హరీష్ జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్యలక్ష్మి జిల్లా వ్యవసాయ అధికారి మురళీకృష్ణ ప్రత్యేక ఆహ్వానితులు ఫుడ్ ప్రాసెసింగ్ అసోసియేషన్ గోవర్ధన్ బాబి ఇతర సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# గిరిజనులు చైతన్యం కావాలి : ఎస్ఐ నాగబాబు



## గూండ్లు గిరిజనులకు దుప్పట్లు పంపిణీ

**వాకాడు, మేజర్‌న్యూస్:** నేటి సమాజంలో గిరిజనులు మారుతున్న కాలానుగుణంగా చైతన్యవంతులు కావాలని, పిల్లలను పనులకు కాకుండా పాఠశాలకు పంపాలని ఎస్సై నాగబాబు సూచించారు. వాకాడు మండల పరిధిలోని గూండ్లు గిరిజన కాలనీలో గల 35 గిరిజన కుటుంబాలకు ఆర్టీసీ కండక్టర్ బలరాం దాతృత్వంతో గురువారం దుప్పట్లు పంపిణీ చేశారు. ఎస్ఐ నాగబాబు మాట్లాడుతూ చలికాలం దృష్ట్యా అందరూ జాగ్రత్త వహించాలన్నారు. గిరిజనులందరూ తమ పిల్లలను చదివించాలని కోరారు. ఉన్నత చదువుతోనే జీవనవిధానంలో మార్పులు చోటు చేసుకుంటాయన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు :కలెక్టర్

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ఇసుక అక్రమ రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్ హెచ్చరించారు. శ్రీకాళహస్తి నియోజకవర్గం తొట్టంబేడు మండలం విరూపాక్షపురం వద్ద స్వర్ణముఖినదిలో గల ఇసుక రీచ్ ను గరువారం ఆయన శ్రీకాళహస్తి శాసన సభ్యులు బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి. ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డితో కలసి పరిశీలించారు. రాత్రి వేళలో కూడా ఇసుకను ట్రాక్టర్లలో తీసుకెళ్తున్నారని తాగి వాహనాలు నడుపుతూ యాక్సిడెంట్లు చేస్తున్నారని స్థానికులు కొందరు కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. కలెక్టరు మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న నూతన ఉచిత ఇసుక విధానంలో ఎలాంటి అవకతవకలకు తావివ్వరాదన్నారు. ఉచిత ఇసుక ప్రజలకు అందుబాటులో ఉంచాలని ప్రభుత్వం ఆదేశించిందన్నారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వానికి ఎలాంటి ఆదాయం ఆశించకుండా చట్టబద్ధమైన రుసుము మాత్రమే చెల్లించడం ద్వారా సదరు ఇసుక రీచ్, డిపో నిర్వహణకు వినియోగించడం జరుగుతోందన్నారు. ఎలాంటి లాభాపేక్ష ప్రభుత్వానికి లేదన్నారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ఆదేశాల మేరకు పేద ప్రజలు వారి ఇళ్ల నిర్మాణాలకు గ్రామాల్లో అందుబాటులో ఉండే ఇసుకను ట్రాక్టర్లలో, ఎడ్లబండి లో తీసుకెళ్ల వచ్చున్నారు. అలా అని ఎలాంటి అక్రమ రవాణాకి తావివ్వరాదన్నారు. అలా చేస్తే కఠిన చర్యలు ఉంటాయన్నారు. సాయంత్రం ఆరు గంటల తర్వాత ఎలాంటి ఇసుక రవాణా నది వద్ద, రీచ్, డిపోల నుంచి జరగరాదన్నారు. తొట్టంబేడు మండలం స్వర్ణముఖి నదిలోని ఇసుక అక్రమంగా కొందరు తరలిస్తున్నారని తెలిపిన నేపథ్యంలో పోలీస్ రెవెన్యూ అధికారులను ఇక్కడ విధులు కేటాయించి. సీసీ కెమెరాలు ఏర్పాటుతో పర్యవేక్షించేలా చర్యలు తీసుకుంటామని కలెక్టరు డాక్టర్ వేంకటేశ్వర్ తెలిపారు. ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి మాట్లాడుతూ...ఈ మధ్యనే మద్యం తాగి కొందరు వాహనాలు నడిపి ఢీ కొట్టడం వలన ఇద్దరు చనిపోయారన్నారు. సదరు నది వద్ద మద్యం తాగిన వారిపై చెక్ చేసే బ్రీత్ అనలైజర్ టెస్ట్ కొరకు ఏర్పాటు చేయాలని పోలీసులకు సూచించారు.



## డొక్కా సీతమ్మ అన్నదాన కార్యక్రమం

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి వినుత కోటా ఆధ్వర్యంలో ఆంధ్రుల అన్నపూర్ణ డొక్కా సీతమ్మ స్ఫూర్తితో శ్రీకాళహస్తి పట్టణంలో ప్రతి గురువారం మధ్యాహ్నం బస్టాండ్ సెంటర్లో అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈరోజు 23వ వారం బస్టాండ్ సెంటర్లో అన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తొట్టంబేడు మండల ఇంచార్జ్ పేట చంద్రశేఖర్. ఉపాధ్యక్షులు తేజ. పట్టణ ఉపాధ్యక్షులు జ్యోతిరామ్, పేట చిరంజీవి. సురేష్,హేమంత్ కుమార్, దినేష్. కొప్పాల వెంకటేష్, లక్ష్మన్. మనీ. శ్రీనివాసులు, ముని చంద్ర. వెంకటరమణ యాదవ్. వెంకటయ్య. సాయి. గురు, ముని కుమార్. గోపి. రమేష్, అల్లా భాష, దివాకర్. చందు వీర మహిళలు లక్ష్మి. కవిత. రాజ్యలక్ష్మి. శారద. గాయత్రి. బత్తేమ్మ తదితరులు పాల్గొన్నారు.



## రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారం

**కార్వేటినగరం, మేజర్‌న్యూస్:** ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులతో భూ సమస్యలు పరిష్కారమవుతుందని కృష్ణాపురం జలాశయం అధ్యక్షులు అన్నామలై అన్నారు. కార్వేటినగరం మండలం పొన్నగల్లు రెవిన్యూ లో గ్రామంలో రెవిన్యూ సరస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ సదస్సులో వచ్చిన అర్జీలు అన్ని త్వరగా పరిష్కరించాలన్నారు. ఈ సదస్సులో 35 అర్జీలు వచ్చినట్లు తాసిల్దార్ నాగరాజు తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భారతి, డిప్యూటీ తాసిల్దార్ త్యాగరాజు, ఆర్ఐ కిరణ్ కుమార్, మండల సర్వే బాబు, సబ్ రిజిస్టర్ సత్య ప్రసాద్, అన్ని శాఖ అధికారులు పాల్గొన్నారు.




## కేంద్రమంత్రిని కలిసిన మాధవనాయుడు

**డక్కిలి, మేజర్‌న్యూస్:** కేంద్ర సివిల్ ఏవియోషన్ మంత్రి కింజవరపు రామ్మోహన్ నాయుడుని గురువారం ఢిల్లీలో టీడీపీ జాతీయ ఉపాధ్యక్ష లు, అండమాన్ నికోబార్ దీవుల టీడీపీ ఇన్చార్జీ వెంపటి మాధవనాయుడు కలిశారు. తిరుపతి వినాశ్రయంకు అంతర్ జాతీయ విమాణ సర్వీసులు నడిచే విదంగా కృషిచేయాలని కొరినట్లు మాధవనాయుడు మీడియాకు తెలిపారు. ఆయనతో పాటు విజయనగరం ఎంపీ అప్పలనాయుడు ఉన్నారు.



## చలిలోను ఆర్టీసి కార్మికుల ఆందోళన

**గూడూరు రూరల్, మేజర్‌న్యూస్:** గూడూరు ఆర్టీసి డిపో మేనేజర్ అక్రమాలపై ఆందోళన చేస్తున్న ఆర్టీసి కార్మికులు చలిని సైతం తట్టుకుని కొనసాగిస్తున్నారు. గురువారం ఉదయం ఎస్‌డబ్ల్యుఎఫ్ నాయకులు కండక్టర్, డ్రైవర్లు, అక్రమ సస్పెన్షన్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఉన్నతాధికారులు తక్షణం చర్యలు చేపట్టి సస్పెండ్ చేయబడ్డ ఉద్యోగులను వెంటనే విధులలోకి తీసుకోవాలని కోరుతూ (సి.ఐ.టి.యు) అనుబంధం ఆధ్వర్యంలో చేస్తున్న రిలే నిరాహార దీక్షలు ఎనిమిదవ రోజుకు చేరుకున్నాయి. ఈరోజు దీక్షల్లో ఎస్.కె. సిరాజ్,ఎం.శేషయ్యలు కూర్చోవడం జరిగింది. గూడూరు పట్టణ సిఐటియు అధ్యక్షులు బి.వి.రమణయ్య మాట్లాడుతూ గత పది రోజుల నుండి వరుసగా తుఫాన్లు, వాయుగుండాలు, భారీ వర్షాలతో జిల్లాను సైతం గజ గజ లాడిస్తున్న చలిని సైతం లెక్కచేయకుండా చేయని తప్పులకు సస్పెండ్ కాబడి పోరాటాలు సాగిస్తున్నా,కూటమి ప్రభుత్వంలో కాని ఉన్నతాధికారులలో ఇప్పటివరకు స్పందన లేకపోవడం ఇది కక్ష సాధింపు చర్యల్లో భాగమేనన్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గూడూరు డిపో మేనేజర్‌పై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సి. హెచ్.రాము డి.శ్రీధర్, పి.కిరణ్, జీ.వీ.రమణయ్య. కే.స.మన్యం, ఎస్ఎస్‌వి.కృష్ణ, ఎం.శేషయ్య, ప్రాంతీయ ట్రేడ్ యూనియన్ల నాయకులు జోగి శివకుమార్, సిఐటియు నాయకులు టి.వెంకటరామిరెడ్డి ఎస్.సురేష్,గుర్రం రమనయ్య, ఈ.శ్రీనివాసులు, అడపాల ప్రసాద్, పుట్టా శంకరయ్య, బి.చంద్రయ్య పాల్గొన్నారు.



## మీ సమస్యలకు మాదే పరిష్కారం

**దొరవారిసత్రం, మేజర్‌న్యూస్:** మీ సమస్యలకు మాదే పరిష్కార బాధ్యత అని రెవెన్యూ సదస్సులో తాసిల్దార్ శైలకుమారి వెల్లడించారు. మండలంలో జరుగుతున్న రెవెన్యూ సదస్సులో భాగంగా గురువారం కరటముడి అనేపూడి గ్రామంలో రెవెన్యూ గ్రామ సభను నిర్వహించి ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించారు.ప్రధానంగా భూ సంబంధ సమస్యలనే ఆ గ్రామ ప్రజలు ఫిర్యాదులు అందించారు. పలు పర్యాయాలు గతంలో మా సమస్యలు పరిష్కరించమని అధికారులకు ఫిర్యాదు చేసిన ఫలితం లేదని, నేడు జరుగుతున్న గ్రామ సభల ద్వారా మా సమస్యల పరిష్కరిస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. తాసిల్దార్ మాట్లాడుతూ ప్రజల వద్దకే పాలన రూపంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రెవిన్యూ సదస్సుల ద్వారా ప్రజా సమస్యలన్నిటిని పరిష్కరించేందుకే ఈ సదస్సులో ఏర్పాటు ఉద్దేశం అన్నారు. నిత్యం ఎదుర్కొంటున్న రెవెన్యూ సమస్యలకు శాశ్వత పరిష్కారాలు చూపడం జరుగుతుందని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బందితో పాటు, ఆ గ్రామం నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.



## సమస్యల పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

**డక్కిలి, మేజర్‌న్యూస్:** రైతులకు సంబందించిన సమస్యలు పరిష్కరించడానికే ప్రభుత్వం రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేసినట్లు తహసీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. గురువారం మండలంలోని శ్రీపురం గ్రామంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఆయన మాట్లాడుతూ రైతులకు పాస్పుక్లు కావాలన్నా భూ విస్తీర్ణంలో తేడాలు ఉన్నా పేరు మార్పులు అవసరమైనా, ఇంకా ఇతర సమస్యలు ఉన్నప్పటికీ రెవిన్యూ సదస్సుల్లో అధికారుల దృష్టికి తీసుకు వచ్చి న్యాయం పొందవచ్చని తెలిపారు. రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన అర్జీలకు త్వరగా పరిష్కారం చూపడం జరుగుతుందన్నారు. రెవిన్యూ సదస్సులో గ్రామస్తులు పలు సమస్యలపై అర్జీలు అందచేశారు. ఈ కార్యక్రమంలలో సర్వేయర్ రాజగోపాల్, వీఆర్వో ఆవని, మండల టీడీపీ పార్టీ అధ్యక్షులు పోలంరెడ్డి కోటేశ్వరరెడ్డి, నాయకులు



అయ్యపరెడ్డి తదితరులు ఉన్నారు.

## ఐపిఎస్ జిఎంలో ప్రతిభ చాటిన ప్రభుత్వ పాలిటెక్నిక్ విద్యార్థినిలు




**కుప్పం, మేజర్‌న్యూస్:** డిసెంబర్ 17, 18 తేదీలలో పలమనేరులోని ప్రభుత్వ మహిళ పాలిటెక్నిక్ కళాశాలలో నిర్వహించిన ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024 (రీజినల్ మెట్)లో స్థానిక డా.వై.సీ జేమ్స్‌యన్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులు అద్భుత ప్రతిభను కనబరిచారని కళాశాల ఇంచార్జ్ ప్రిన్సిపాల్ సి. హెచ్.సుబ్బన్న తెలిపారు. డిస్కస్ త్రో విభాగంలో ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ విభాగపు విద్యార్థిని కుమార్ ఈ నిహారిక మూడో స్థానంలో నిలిచి కామ్స్ పతకమును సాధించారని తెలిపారు.

అదేవిధంగా 100 మీటర్ల పరుగు పందెంలో ద్వితీయ సంవత్సరం కంప్యూటర్ విభాగపు విద్యార్థిని కుమారి పీస్ పూర్తి ద్వితీయ స్థానంలో పొంది ప్రత్యేక ప్రశంస బహుమతిని కైవసం చేసుకున్నారని తెలిపారు. విజేతలను కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ సి. హెచ్ సుబ్బన్న, కంప్యూటర్ విభాగ్యపతి పి శ్రీనివాసులు, ఇంచార్జ్ ఫిజికల్ డైరెక్టర్ జిఎన్.రమేష్ విద్యార్థులు మెంటార్ కె.ఎం.జోష్ణ, ఇతర విభాగాధిపతులు అధ్యాపకులు కళాశాల సిబ్బంది, విద్యార్థిని విద్యార్థులను అభినందించారు.

## మహాశివరాత్రి వైభవంగా నిర్వహించాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** శ్రీకాళహస్తీశ్వర దేవస్థానంలో 2025 సంవత్సరం ఫిబ్రవరిలో జరగబోవు మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలపై దేవస్థానం అన్ని శాఖలు అధికారులతో గురువారం దేవస్థానం పరిపాలన భవనంలో సమావేశహాలులో దేవస్థానం కార్యనిర్వహణాధికారి టి.బాపిరెడ్డి ఆధ్వర్యంలో సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈఓ మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించాలని. ప్రతి శాఖ వారి పనులు సకాలంలో పూర్తి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్య నిర్వహణాధికారి టి.బాపిరెడ్డి, డిప్యూటీ ఈఓ కృష్ణారెడ్డి, ఈఈ మురళీధర్ రెడ్డి, దేవస్థానంలో అన్ని శాఖలు అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.



## కేంద్ర హోంమంత్రి వ్యాఖ్యలపై కెవిపిఎస్ ఆందోళన

**గూడూరు, మేజర్‌న్యూస్:** రాజ్యంగ నిర్మాతల్లో ఒకరైన డాక్టర్ బిఆర్ అంబేద్కర్‌పై కేంద్ర హోం మంత్రి అమిత్‌షా వ్యాఖ్యలు సిగ్గు చేటని కెవిపిఎస్ ఇతర ప్రజా సంఘాలు ఆరోపించాయి. గురువారం ఉదయం గూడూరు టవర్ క్లాక్ సెంటర్లో డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహంవద్ద కెవిపిఎస్ నాయకుల అడపాల ప్రసాద్ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. నాయకులు మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వ్యవస్థలోని ప్రధాన భాగమైన పార్లమెంటు సాక్షిగా అమితాషా అంబేద్కర్‌పై అహంకార పూరితమైన వ్యాఖ్యలపై దళిత ప్రజాసంఘాలు తీవ్రంగా నిరసన వ్యక్తం చేస్తూ ఖండించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ధారా కోటేశ్వరరావు, గంటా వెంకటేశ్వర్లు, గుర్రం రమణయ్య, ఎస్.సురేష్, జోగి శివకుమార్, ఆర్‌సి శీనయ్య, బాలాజీ, బి.చంద్రయ్య, పి.శ్రీనివాసులు, బి.వి రమణయ్య గాలి నాగరాజు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.




## 22న 35 చిన్నకథ కాదు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్

**తిరుపతి, మేజర్‌న్యూస్:** వినోదంతోపాటు విజ్ఞానం పెంపొందించే కార్యక్రమాలతో అలరించేజీ తెలుగు ఈ సంవత్సరం జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకుని 35 చిన్న కథ కాదు సినిమా ప్రసారం చేసేందుకు సిద్ధమైంది. ప్రఖ్యాత గణిత శాస్త్రజ్ఞుడు శ్రీనివాస రామానుజన్ గణితశాస్త్రానికి చేసిన సేవలను స్మరించుకుంటూ ఆయనకు నివాళులు అర్పిస్తోంది.జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా 35 చిన్నకథ కాదు వరల్డ్ టెలివిజన్ ప్రీమియర్ డిసెంబర్ 22న (ఆదివారం) మధ్యాహ్నం 3 గంటలకు జీ తెలుగులో మాత్రమే సినిమా కథ లెక్కల చుట్టూ తిరుగుతుంది. తిరుపతిలో నివసించే మధ్యతరగతికి చెందిన భార్యాభర్తలు సత్య ప్రసాద్ (విశ్వదేవ్రాచకొండ), సరస్వతి (నివేదా థామస్). వారికి ఇద్దరు కొడుకులు అరుణ్(అరుణ్దేవ్ పోతుల), వరుణ్(అభయ్ శంకర్), అరుణ్ గణిత నియమాలు తప్పని వాటిని ఎందుకు పాటించాలంటూ ప్రశ్నలు అడుగుతూ ఉంటాడు. మ్యాథ్స్ టీచర్ చాణక్య వర్మ (ప్రియదర్శి) అరుణ్ని జీరో అని పిలవడంతో సరస్వతి,సత్య ఆందోళన చెందుతారు. అరుణ్ అడిగే ప్రశ్నలేంటి? సరస్వతి తన కొడుకు సమస్యను ఎలా పరిష్కరిస్తుంది? అనేవిషయాలు తెలియాలంటే జీ తెలుగులో ప్రసారమయ్యే 35 చిన్న కథ కాదు సినిమా చూడాల్సిందే. గణిత శాస్త్రంలో అంకెలు సృష్టించే మాయాజాలం, ఆకట్టుకునే కథాంశంతో మేళవించిన అసాధారణ కథతో రూపొందిన ఈ సినిమాకి నందకిషోర్ ఈమని దర్శకత్వం వహించారు. ఈ సినిమాలో నివేదా థామస్,ప్రియదర్శి, విశ్వదేవ్ రాచకొండ, గౌతమి కీలక పాత్రలు పోషించారు. ఎమోషనల్ అండ్ ఫ్యామిలీఎంటర్టైనర్గా అలరించిన 35 చిన్న కథ కాదు సినిమాని జీ తెలుగు వేదికగా మీరూచూసేయండి.



# భూ సమస్యలు పరిష్కారానికే రెవెన్యూ సదస్సులు

## - కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్



**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** దీర్ఘ కాలంగా అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలు పరిష్కారానికే రెవిన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ డాక్టర్ ఎస్.వెంకటేశ్వర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ సదస్సులు అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తోందన్నారు. ప్రజలు ఈ సదస్సులు వినియోగించుకుని భూ సమస్యలు పరిష్కరించుకోవాలని కలెక్టరు సూచించారు. తొట్టంబేడు మండలం విరూపాక్ష పురంలో గురువారం నిర్వహించిన రెవిన్యూ సదస్సులో ఎమ్మెల్యే బొజ్జల వెంకటసుధీర్ రెడ్డి. శ్రీకాళహస్తి ఆర్డీవో భానుప్రకాశ్ రెడ్డితో కలసి కలెక్టరు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని రెవెన్యూ గ్రామాల్లో ఈ నెల 6 నుంచి వచ్చే నెల 8వ తేదీ వరకు 33 రోజుల పాటు రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. పీజీఆర్ఎస్ ఫిర్యాదులు పరిశీలిస్తే సుమారు 70 శాతం రెవెన్యూ సమస్యలు ఉన్నాయన్నారు. ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు భూ సమస్యల పరిష్కారం కోసం రెవెన్యూ సదస్సులకు శ్రీకారం చుట్టారన్నారు. ఈ సదస్సులు సక్రమంగా నిర్వహించి సమస్యలు పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ రెవెన్యూ సదస్సుల వేదిక రెవెన్యూ సంబంధిత సమస్యలు పరిష్కారానికి చక్కగా ఉపయోగ పడుతుందన్నారు. తహసీల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సంబంధిత గ్రామాల వీఆర్వో, మండల సర్వేయర్, రిజిస్ట్రేషన్ శాఖ ప్రతినిధి, అవసరమైన చోట్ల అటవీ, దేవాదాయ శాఖ, వక్ఫ్ బోర్డు సిబ్బందితో కూడిన ఈ అధికార బృందాలు ఈ కార్యక్రమంలో పాల్గొంటాయని తెలిపారు. రెవెన్యూ సదస్సు నిర్వహించే రోజున వచ్చే అర్జీలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. సర్వే, అడంగల్, 1-బి రికార్డు, కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రం, మ్యుటేషన్, పేరు సవరణ తదితర పత్రాలకు ఎలాంటి రుసుము చెల్లించాల్సిన అవసరం లేదన్నారు. మిగిలిన రోజులలో వచ్చే అర్జీలకు నిర్దేశిత రుసుములు చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఇక ఎమ్మెల్యే బొజ్జల వెంకట సుధీర్ రెడ్డి మాట్లాడుతూ... రెవెన్యూ సమస్యల పరిష్కారం కొరకే రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నామన్నారు. రెవెన్యూ, భూ సంబంధిత సమస్యలు ఉంటే అర్జీలు ఇవ్వాలన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడ్డాక నారా చంద్రబాబు నాయుడు ల్యాండ్ గ్రాబింగ్ చట్టం తీసుకు వచ్చారన్నారు. ఈ చట్టం ప్రకారం ఎవరైనా భూ కబ్జాలకు పాల్పడితే తప్పక కేసు నమోదు చేసి పీడీ యాక్ట్ అమలు చేస్తారన్నారు. జైలు శిక్ష సుమారు 8 ఏళ్లు, ఆ పై వరకు ఉంటుందన్నారు. ఇది మంచి ప్రభుత్వం అని... ప్రజలకు మేలు చేయాలని తపన పడుతున్న ప్రభుత్వం అని తెలిపారు. గత ప్రభుత్వంలో చుక్కల భూములు, పట్టాల పంపిణీ లలో పలు అవకతవకలు జరిగాయని, బాధితులు సదరు అంశాలపై ఏవైనా ఫిర్యాదులు ఉంటే అధికారులు దృష్టికి తీసుకురావాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం ప్రజల నుంచి కలెక్టర్, ఎంఎల్ఏ, సంబంధిత అధికారులు అర్జీలు స్వీకరించారు. ఈ సమావేశంలో తహసీల్దారు మధుసూదనరావు, ఎంపీడీవో సురేంద్రనాథ్ పాల్గొన్నారు.

# లబ్ధిదారులకు రానున్న మూడు నెలల్లో సహాయ పరికరాలు పంపిణీ

## - జిల్లా కలెక్టర్ సుమిత్‌కుమార్
## - ఎమ్మెల్యే డాక్టర్ కె. మురళీమోహన్



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** ఈ శిభిరాలలో గుర్తించిన లబ్ధిదారులకు రానున్న మూడు నెలల్లో సహాయ పరికరాలు పంపిణీకి చేయడం జరుగుతుంది. విభిన్న ప్రతిభావంతులు, వయోవృద్ధుల 462 మంది శిబిరానికి రాగా అందులో 390 మంది అర్హులు కాగా 72 మంది ఇప్పటికే పరికరాలు పొందివారు ఉన్నారు. విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులకు సహాయ పరికరాల నమోదుకు ప్రత్యేక గుర్తింపు శిబిరాన్ని నిర్వహించడం జరిగిందని పూతలపట్టు నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ కె. మురళీమోహన్ పేర్కొన్నారు. భారత ప్రభుత్వ సంస్థ ద్వారా జిల్లాలో ఈ నెల 17 నుండి 24వ తేది వరకు విభిన్న ప్రతిభావంతులు, వయో వృద్ధులకు సహాయ పరికారములు నమోదుకు ప్రత్యేక గుర్తింపు శిబిరం లో బాగంగా గురువారం పూతలపట్టు మండల కేంద్రం,జడ్పీ హై స్కూల్ నందు ఏర్పాటు చేసిన శిభిరాన్ని జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్‌తో కలసి ఎమ్మెల్యే డాక్టర్ కె. మురళీమోహన్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భారత ప్రభుత్వంచే చిత్తూరు జిల్లాలోని దివ్యాంగులు మరియు వయో వృద్ధులకు సహాయ పరికరాల పంపిణీ కొరకు జిల్లా విభిన్న ప్రతిభావంతులు,హిజ్రాలు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో భారత ప్రభుత్వం సామాజిక న్యాయ మరియు సాదికారిత మంత్రిత్వ శాఖ వారి సౌజన్యంతో కృత్రిమ అవయవాల తయారీ సంస్థ కాన్పూర్ సహాయ పరికరాల గుర్తింపు శిభిరాలను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ అవకాశాన్ని నియోజకవర్గం పరిధిలోని విభిన్న ప్రతిభావంతులు , వయోవృద్ధు లు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ ఈ నెల 20 న శుక్రవారం పి సి యన్ బాలుర హై స్కూల్ నగరి నందు, 21న శనివారం పుంగనూరు వేంకటేశ్వర టెంపుల్ వెనుక గల బి ఆర్ ప్రభుత్వ హైస్కూల్ నందు, 22న ఆదివారం పలమనేరు జెడ్ పి హైస్కూల్ నందు, 23న సోమవారం కుప్పం ఆర్ టి సి బస్ స్టాండ్ దగ్గర గల రాజ వారి పార్క్ నందు, 24న మంగళవారం రామకుప్పం జెడ్ పి హైస్కూల్ నందు విభిన్న ప్రతిభావంతులు, వయోవృత్తుల పరీక్షించి ఎంపిక చేసేందుకు ప్రత్యేక గుర్తింపు శిబిరాలను నిర్వహిస్తారన్నారు. ఈ శిబిరాల నందు చేతి కర్రలు, వాకర్లు, మూడు కాళ్ళ చేతి కర్రలు, నాలుగు కాళ్ళ చేతి కర్రలు, వాకర్స్, చంక కర్రలు, వీల్ చైర్లు, చెవి వెనుక ధరించే వినికిడి యంత్రాలు, బ్యాటరీ ట్రై సైకిల్, మూడు చక్రాల సైకిళ్ళు , రోలోటర్స్, యం.ఎస్.కిట్స్, అంధుల చేతి వాచ్, అంధుల చేతి కర్రలు, టచ్ ఫోన్, వాయిస్ ఫోన్, ఎల్ బో క్రచస్, బారైన కుష్టు వ్యాధి గ్రస్తులకు లోప్రేసి కిట్లు, డైసి ప్లేయర్, యం.యస్.ఐ.డి. కిట్స్, స్మార్ట్ కెన్ కృత్రిమ అవయములు మొదలగు వివిధ రకములైన ఉపకరణములు పంపిణీ కొరకు గుర్తించబడినవని తెలిపారు. ఈ శిభిరమునకు వచ్చేవారు రేషన్ కార్డు, ఆదార్ కార్డు, ఆదాయ ధృవీకరణ పత్రము,4-ఫోటోలు, మొబైల్ నెంబర్ తో అన్ని పత్రములు 2-సెట్స్ జిరాక్స్ తీసుకోని రావలెనన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్డీఏ పి డి.బి.శ్రీదేవి,ఆర్డీఓ శ్రీనివాసులు సంస్థ సిబ్బంది,తహశీల్దార్ గుఙప్ప, ఈఓ పి ఆర్డీ,సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కాణిపాకం వరసిద్ధుని సేవలో ఎమ్మెల్యే గురుజాల

**ఐరాల మేజర్‌న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వార ని చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ గురువారం ఉదయం దర్శించుకున్నారు, స్వామి వారి సందర్శ నార్ధం విచ్చేసిన వారికి ఆలయ సాంప్రదాయ ప్రకారం రాజగోపురం వద్ద ఆలయ ఎఈఓ రవీంద్రబాబు, ఆలయ సూపర్ డెంట్ కోదండపాణి, వేదపండితులు, అర్చకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం వారు స్వామి వారి సేవలో పాల్గొని స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. తరువాత ఆలయ అశ్వరచన మండపంలో వేదపండితుల చే అశ్వరచన చేసిన తరువాత ఆలయ సూపర్ డెంట్ వాసు చేతులు మీదగా స్వామి వారి తీర్ధ ప్రసాదాలు, చిత్రపటాలు,శేష వస్త్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

**కాణిపాకం వరసిద్ధునికి రూ. లక్ష విరాళం :** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయ అభి వృద్ధి కి హైదరాబాద్ కు చెందిన విద్యా సాగర్ రెడ్డి 1 లక్ష రూపాయలు చెక్కు రూపంలో టెంపుల్ ఇన్‌స్పెక్టర్ బాలాజీ నాయుడు చేతులు మీదగా గురువారం ఉదయం విరాళంగా అందజేశారు. ఈ విరాళ ధాత ఆలయ సంప్రదాయ ప్రకారం. ఈవిరాళ ధాతకు స్వామివారి దర్శన భాగ్యం కల్పించి స్వామి వారి తీర్థ ప్రసాదాలు అందజేశారు.





# సూక్ష్మ, చిన్న మధ్యతరహా పరిశ్రమలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం తీసుకొంటున్న చర్యలేంటి : ఎంపీ గురుమూర్తి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు (ఎంఎస్ఎంఈ) సంబంధించి కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహకాలు, ఆర్థిక మద్దతు లాంటి అంశాల గూర్చి తిరుపతి ఎంపీ మద్దిల గురుమూర్తి పార్లమెంటులో ప్రస్తావించారు. తయారీ రంగంలోని సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకు ప్రత్యేకంగా క్రెడిట్ గ్యారెంటీ పథకాన్ని విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం ఆలోచిస్తోందా, ఈ పథకం కింద కొత్తగా ఏర్పాటు చేసే పరిశ్రమలకు అదనపు ఆర్థిక మద్దతు లేదా క్రెడిట్ నిబంధనలలో సడలింపు ఉందా, ఆంధ్రప్రదేశ్‌లో ఈ పరిశ్రమల పరిధి, కవరేజి వివరాలు తెలుపగలరు అని ప్రశ్నించారు. ఈ ప్రశ్నకి కేంద్ర సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమల శాఖ సహాయ మంత్రి శోభ కరంద్లాజే సమాధానం ఇస్తూ సూక్ష్మ, చిన్న, మధ్యతరహా పరిశ్రమలకి యంత్రాలు, పరికరాల కొనుగోలు కోసం టర్మ్ లోన్‌లను సులభతరం చేస్తూ ఎటువంటి ఆస్తి గ్యారంటీ, థర్డ్-పార్టీ గ్యారెంటీ లేకుండా క్రెడిట్ గ్యారెంటీ స్కీమ్ ప్రవేశపెట్టబడుతుందని యూనియన్ బడ్జెట్ 2024-25లో ప్రకటించారని తెలియజేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఫైనాన్షియల్ సర్వీసెస్ సమాచారం ప్రకారం బడ్జెట్ ప్రకటన అమలును చేపట్టారని ఈ సందర్భంగా తెలియజేశారు. ఇందుకు



# నారా భువనేశ్వరిని కలిసిన టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం

**కుప్పం, మేజర్‌న్యూస్:** నియోజకవర్గంలో నాలుగు రోజుల పర్యటనకు ముఖ్యమంత్రి చంద్రబాబు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్టి నారా భువనేశ్వరమ్మను టీటీడీ బోర్డు మెంబర్ శాంతారాం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈ సంధర్భంగా తిరుమల తిరుపతి దేవస్థానం నుంచి తెచ్చిన ప్రత్యేక ప్రసాదంను ఆమెకు అందించారు. ఈ సందర్భంగా భువనేశ్వరమ్మ తిరుమలకు వచ్చి భక్తులకు అన్ని విధాల సహాయ సహకారాలను అందించాలని చెప్పారు. నాయి బ్రాహ్మణుల సంక్షేమం, అభివృద్ది కోసం సహాయ సహకారాలు అందించాలని భువనేశ్వరమ్మకు శాంతారామ్ వినతి చేసుకొన్నారు.



# అయ్యప్ప భక్తులతో కాణిపాకం ఆలయం కిట కిట



**ఐరాల మేజర్ న్యూస్:** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి ఆలయంలో గురువారం వేకుజమానుంచే అయ్యప్ప స్వామి భక్తులు క్యూలైన్లలో కిట కిటలాడుతూ స్వామివారి దర్శనం కోసం బారులు తీరినారు. భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండాఆలయ ఈఓ కె.పెంచల కిషోర్ ముందు జాగ్రత్త చేయగా తగు చర్యలు తీసుకున్నారు. శ్రీ స్వామివారి ఆలయమునకు పోటెత్తుతున్న అయ్యప్పస్వాముల భక్తుల తాకిడి, శబరిమలై తలపిస్తున్న కాణిపాకం,కార్తీక మాసం కావడంతో శబరిమలై వెళ్లే అయ్యప్ప స్వామి భక్తులు వారు ముందుగా కాణిపాకం వరసిద్ధి వినాయక స్వామివారిని దర్శనం చేసుకుకొని తరువాత శబరమలై కి వెళ్లడం అనువాయితిగా మారింది. అందులో భాగంగా నే ఆలయ పార్కింగ్ ప్రదేశాలు దేవస్థానం పరిసరాల్లో అయ్యప్ప భక్తులతో సందడి వాతావరణం, ఉదయం నుంచి రోడ్లలో బారులు తీరుతున్న భక్తులు, దేవస్థానం వారు అయ్యప్ప భక్తులకు పార్కింగ్ ప్రదేశాల్లో స్నానలు తగిన సౌకర్యాలను ఆలయ అధికార్లు ఏర్పాటు చేశారు.

# సాంఘిక సంక్షేమల హాస్టళ్లలో మరమ్మతులు పూర్తి చేయండి: ఎమ్మెల్యే ఆరణి

**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్ :** నగరంలోని ఐదు సాంఘిక సంక్షేమల హాస్టల్స్‌లో మరమ్మత్తులు జనవరి నెలలోపు పూర్తి చేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు ఆదేశించారు. ఎన్డీఏ కూటమి ప్రభుత్వం అధికారంలోకి సంక్షేమ హాస్టల్స్ లో చదువుకుంటున్న విద్యార్థుల పట్ల ప్రత్యేక శ్రద్ద చూపుతున్నట్లు ఆయన తెలిపారు. స్థానిక చెన్నారెడ్డి కాలనీలోని హాస్టల్స్ ను ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం ఉదయం పరిశీలించారు. మొదటగా ఎస్సీ గర్ల్స్ హాస్టల్ ను పరిశీలించగా హాస్టల్ ఫ్లోరింగ్ పెచ్చులు ఊడి ఉండటాన్ని గమనించారు. అలాగే హాస్టల్ లోని ఏ ఒక్క బాత్ రూం కు తలుపులు లేకపోవడం పట్ల ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. హాల్ లోకి మూత్రవిసర్జన వాసన కొడుతుండటం పట్ల ఆయన అసంతృప్తి వ్యక్తం చేశారు. వాడిన కూరగాయలను చూసి ఆశ్చర్యం వ్యక్తం చేస్తూ తాజా కూరగాయలనే వాడాలని ఆయన ఆదేశించారు. కాగా గర్ల్స్ హాస్టల్ ఆవరణలో ఖాళీ మందు బాటిల్ ఉండటంపై ఆయన తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అలాగే బిసి హాస్టల్ లను ఆయన పరిశీలించారు. హాస్టల్ లో అందుతున్న వసతులపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. హాస్టల్ ఆవరణను పరిశుభ్రంగా ఉంచాలని వార్డ్స్ ను ఆయన ఆదేశించారు. హాస్టల్స్ అభివృద్ధి కోసం ఎన్డీఏ కూటమి ప్రభుత్వం నలభై లక్షలా డెబ్బయ్ వేలు విడుదల చేసినట్లు ఆయన తెలిపారు. జనవరి నెలాఖరకు హాస్టల్స్ లోని అన్ని మరమ్మత్తులను పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో కార్పోరేటర్ నరసింహాచ్చారి, టిడిపి నాయకులు మహేష్ యాదవ్, పాటకం వెంకటేష్, కేవి రమణ,ఆదిలక్ష్మి, రాధిక, గణేష్, సుబ్రమణ్యం, నారమల్లి ప్రకాష్, జనసేన నాయకులు పనతల వెంకటేష్, విజయ్ రాయల్, కీర్తన, బాబ్జీ, కెఎంకె లోకేష్, ఆముదాల వెంకటేష్, సుబ్బారావు, కుమార్, రవి, పవన్ 41 వ వార్డు జనసేన పార్టీ నాయకులు దిలీప్ తదితరులు పాల్గొన్నారు.





# డీఆర్‌డీఏ పథకాలను సమర్థవంతంగా అమలు చేసే ప్రక్రియ చేపట్టండి

**- ఇంచార్జ్ డీఆర్‌డీఏ పీడీ శ్రీదేవి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ నిర్దేశించిన పథకాలను క్షేత్రస్థాయిలో సమర్థవంతంగా అమలయ్యే విధంగా సిబ్బంది కృషి చేయాలని ఇంచార్జ్ డిఆర్డిఏ పిడి శ్రీదేవి ఆదేశించారు. గురువారం చిత్తూరు లోని డిఆర్డిఏ సమావేశ మందిరంలో జిల్లాలోని 18 మండలకు చెందిన డి ఆర్ డి ఏ వెలుగు సిబ్బందితో సమీక్షించారు. ఈ సందర్భంగా పిడి మాట్లాడుతూ పేదరికం లేని సమాజాన్ని నిర్మించాలన్న సంకల్పంతో రాష్ట్ర ప్రభుత్వం డిఆర్డిఏ ద్వారా అనేక పథకాలను చేపట్టిందన్నారు. ఈ పథకాలను క్షేత్ర స్థాయిలోకి తీసుకెళ్లి గ్రామీణ పేదలకు చేరువ అయ్యేవిధంగా కృషి చేయాలన్నారు. ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం స్వర్ణాంధ్ర 2047 డాక్యుమెంట్ ను ఆవిష్కరించిందని. ఆరోగ్యం, సంపద సంతోషమే లక్ష్యంగా ఈ ఈ డాక్యుమెంట్ ను రూపొందించడం జరిగిందన్నారు. భావితరాలకు ఉజ్వల భవిష్యత్తు ఇవ్వాలన్న సంకల్పంతో నిర్దేశించిన ఈ డాక్యుమెంట్ ముఖ్య ఉద్దేశమని, అయితే ఇందులో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ పాత్ర కీలకం అని చెప్పారు. స్వయం సహాయక సంఘాలు ఏర్పాటుతో ఇప్పటికే గ్రామాల్లో పేద మహిళల్లో ఆర్థిక స్వాలంబన చేకూరిందని, అయితే డిఆర్డిఏ చేపడుతున్న పథకాలను అర్హులకు చేరవేసి వారిని మరింత ఆర్థిక అభివృద్ధి చెందే



విధంగా కృషి చేయాలన్నారు. జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ చేపట్టి అన్ని పథకాలు గ్రామ స్థాయిలో వెళ్లాలంటే క్షేత్రస్థాయి స్థాయి సిబ్బంది చిత్తశుద్ధితో పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. స్వయం సహాయ సంఘాల్లో సంఘానికి ఒకరైన పారిశ్రామిక వేత్తలుగా తీర్చిదిద్దాలన్నది ప్రభుత్వ ఆశయమని తెలిపారు. కావున సంఘాల్లో అర్హత కలిగిన మహిళలను చైతన్యవంతులు చేయాలన్నారు. తద్వారా సమాజం ఆర్థికంగా పురోగతి సాధిస్తున్నారు. అయితే పరిశ్రమ స్థాపన విషయంలో ముందుచూపు అవసరం అన్నారు. సంఘాల్లో ఆర్థిక లావాదేవీల విషయంలో ఎక్కడ పొరపాటు లేకుండా చూడాలన్నారు. ఆన్ లైన్ ఆర్థిక లావాదేవీలకు ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. తమ కేటాయించిన విధులు బాధ్యతలను సమర్థవంతంగా అమలు చేయాలన్నారు. చిత్తూరు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అన్ని రంగాల్లో రాష్ట్రంలోనే అగ్రగామిగా నిలిపేందుకు కిందిస్థాయి సిబ్బంది కృషి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపిడి రవికుమార్ డిపిఎంలు వెంకటేష్, రవి, ఏపీఎం సుబ్బారెడ్డి, మధుసూదన్, తదితరులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

**- ట్రస్ట్ ద్వారా విద్యా, వైద్య రంగాల్లో ఉపాధి అవకాశాలు కల్పిస్తాం**
**- కుప్పం ఎన్టీఆర్ సర్కిల్ లో**
**పలు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్న నారా భువనేశ్వరి**

**కుప్పం, మేజర్‌న్యూస్:** ఎన్టీఆర్ ట్రస్ట్ ప్రజాసేవకే అంకితమని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. పేద ప్రజలకు చేతనైనంత సాయం చేయాలనే ఉద్దేశంతో చంద్రబాబు ఎన్టీఆర్ మెమోరియల్ ట్రస్ట్ ను ప్రారంభించారని, ఆయన ఆశయాలను తాను ముందుకు తీసుకెళ్తున్నానని భువనేశ్వరి చెప్పారు. కుప్పం బస్టాండ్ సమీపంలోని ఎన్టీఆర్ సర్కిల్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భువనేశ్వరి పాల్గొన్నారు. చిరు వ్యాపారులకు తోపుడు బండ్లు, మహిళలకు కుట్టు మిషన్లు, దివ్యాంగులకు మూడు చక్రాల వాహనాలు , వినికిడి లోపం ఉన్నవారికి పరికరాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఎన్టీఆర్ స్ఫూర్తితో ట్రస్ట్ తరపున అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నాము. ట్రస్ సభ్యులు, వాలంటీర్ల సహకారంతోనే ఇన్ని కార్యక్రమాలు విజయవంతంగా నిర్వహించగలుగుతున్నాం.

**ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున సేవలను మరింత విస్తరిస్తాం:** హైదరాబాద్, విశాఖ పట్నం, రాజమండ్రి, తిరుపతిలో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున రక్తదాన శిబిరాలు ప్రారంభించాము. వీటి ద్వారా 8.4 లక్షలమంది లబ్ధి పొందారు. తలసేమియా వ్యాధితో బాధపడుతున్న 226 మంది చిన్నారులకు ట్రస్ట్ ద్వారా ఉచిత వైద్యం అందించాము. అలాగే ట్రస్ట్ తరపున మెడికల్ క్యాంప్స్ నిర్వహిస్తున్నాము. వీటి ద్వారా 20 లక్షల 92 వేల మంది లబ్ధి పొందారు. మెడికల్ క్యాంప్స్ నిర్వహణకు రూ. 22.43 కోట్ల ఖర్చు చేశాము. ఎన్టీఆర్ సంజీవని క్లీనిక్స్ ద్వారా 2 లక్షల 15 వేల 601 మంది లబ్ధి పొందారు. ఉచిత మొబైల్ క్లీనిక్స్ వల్ల 86 వేల మందికి వైద్యం అందించాం.

**ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా పేద విద్యార్థులకు ఉచిత విద్య:** ఎన్టీఆర్ ట్రస్ట్ ద్వారా తెలంగాణ గండిపేటలో స్కూలు, ఉమెన్స్ డిగ్రీ కాలేజ్ నడుపుతున్నాము. దాని ద్వారా వచ్చిన లాభంతో ఆంధ్రప్రదేశ్ లోని చల్లపల్లిలో స్కూలు నడుపుతున్నాము. ఈ స్కూల్ ద్వారా పేద పిల్లలకు, టీడీపీ కార్యకర్తల కుటుంబాల బిడ్డలకు ఉచితంగా విద్య అందిస్తున్నాము. ప్రతి ఏడాది 300 మంది విద్యార్థులకు ఉచిత విద్య, వసతి కల్పిస్తున్నాము. స్కాలర్ షిప్స్ ద్వారా



4,250 మంది లబ్ధి పొందారు. ఇందుకోసం రూ. 3.44 కోట్లు ఖర్చు చేశాము. 20 వేల మందికి పైగా అనాథ పిల్లలు ఇక్కడ చదువుకుని ఐటీ సహా అనేక రంగాల్లో స్థిరపడ్డారు. విద్యార్థినులకు ఎడ్యుకేషన్ స్కాలర్ షిప్ కింద రూ. 2 కోట్ల 73 వేలు వెచ్చించాము. 150 మందికి ఉచితంగా డీఎస్సీ కోచింగ్ అందిస్తున్నాము. రూపాయి తీసుకోకుండా శిక్షణ అందిస్తున్న ఫ్యాకల్టీకి మనస్ఫూర్తిగా మాతో చేయి కలిపిన ఫ్యాకల్టీకి కృతజ్ఞతలు తెలుపుతున్నాను. ట్రస్ట్ తరపున కుప్పంలో స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ప్రారంభించాము. 163 మంది మహిళలకు టైలరింగ్ లో 163 మందికి టైలరింగ్ లో శిక్షణ ఇచ్చాము. ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున న్యూట్రి ఫుల్ యాప్ తెచ్చాము. విపత్తులు వచ్చినప్పుడు ప్రభుత్వాల కంటే ముందే స్పందించి ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఇప్పటి వరకూ 21 లక్షల మందికి ఆపన్నహస్తం అందించాము అని తెలిపారు.





# పల్లె పండుగ పనులు పరిశీలించిన కలెక్టర్

**తొట్టంబేడు, మేజర్‌న్యూస్:** మండలంలోని చిన్నసింగమాలలో పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన పనులను గురువారం తిరుపతి కలెక్టరు డాక్టర్ ఎస్.వేంకటేశ్వర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పల్లెలను అభివృద్ధి చేసే దిశగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు. ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సారథ్యంలో పల్లె పండుగ కార్యక్రమం చేపట్టారన్నారు. తిరుపతి జిల్లా లోని గ్రామాలన్నింటిలో గ్రామ సభలు నిర్వహించి గ్రామాలు అభివృద్ధికి ప్రణాళికలు రూపొందించుకుని పలు అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం చుట్టామన్నారు. ఇది గొప్ప కార్యక్ర మని కలెక్టర్ డాక్టర్ ఎస్ వెంకటేశ్వర్ అన్నారు. ఈయన వెంట పంచాయతీ రాజ్ అధికారి రామ్మోహన్, డ్వామా పీడీ శ్రీనివాస ప్రసాద్, ఆర్డీవో భాను ప్రకాష్ రెడ్డి, ఎంపీడీవో సురేంద్ర నాథ్, తహసీల్దారు మధుసూదనరావు, ఏపీవో సుజాత తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా విపత్తు సహాయ నిధికి శ్రీసిటీ రూ. కోటి విరాళం

**తడ (శ్రీసిటీ) మేజర్‌న్యూస్ :** వరద సహాయక చర్యలకు మద్దతుగా శ్రీసిటీ పారిశ్రామిక కుటుంబం వారి కార్పొరేట్ సామాజిక బాధ్యత ( సి ఆర్ ఎస్) చర్యల్లో భాగంగా, జిల్లా విపత్తు సహాయ నిధికి కోటి రూపాయల విరాళాన్ని ఇచ్చింది. ప్రభుత్వ పరిశ్రమల శాఖ కార్యదర్శి డాక్టర్ యువరాజ్, సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం సమక్షంలో శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి విరాళం చెక్కును తిరుపతి జిల్లా జాయింట్ కలెక్టర్ శుభం బన్సాల్ కు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీసిటీ మరియు దాని పరిశ్రమల భాగస్వామ్య సమిష్టి కృషిని డాక్టర్ యువరాజ్ ప్రశంసించారు. ఈ తరహా సాయం సామాజిక బాధ్యత, సమాజ సంక్షేమం పట్ల కార్పొరేట్ రంగం నిబద్ధతను ప్రతిబింబిస్తుందని ఆయన స్పష్టం చేశారు. ఈ నిధులు ఈ ప్రాంతంలోని వరద భాదితులకు సకాలంలో సాయం అందించడంతో పాటు వారు తిరిగి కోలుకోవడంలో కీలక పాత్ర పోషిస్తాయని శుభం బన్సల్ చెప్పారు. బాధిత కుటుంబాలకు తన సంఘీభావాన్ని తెలియజేసిన డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, విపత్తు సహాయ కార్యక్రమాలకు మద్దతు ఇవ్వడంలో శ్రీసిటీ నిబద్ధతను పునరుద్ఘాటించారు. ఆయన మాట్లాడుతూ, “అవసర సమయాల్లో శ్రీసిటీ కమ్యూనిటీ ఎల్లవేళలా అండగా నిలిస్తుందని విశ్వసిస్తాను. ఈ సహకారం సహాయక చర్యలకు తోడ్పడేందుకు, సవాళ్లను ఎదుర్కొనే దృఢత్వాన్ని పెంపొందించడంలో మా నిబద్ధతకు చిహ్నం. ఉదార విరాళాలతో సహకరించిన మా పారిశ్రామిక భాగస్వాములందరికీ నా కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను” అన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని పరిశ్రమలు విరాళాలు అందచేసేందుకు ముందుకొస్తాయని చెప్పారు. శ్రీసిటీ మరియు వివిధ పరిశ్రమలు, సర్వీస్ ప్రొవైడర్లు, నిర్మాణ సంస్థలు సంయుక్తంగా ఈ విరాళాన్ని సేకరించారు. అందజేశారు వున్నాయి. జిల్లా యంత్రాంగం సూచించిన విధంగా ఈ నిధులు ఇటీవలి వరదల్లో జిల్లాలో తీవ్రంగా దెబ్బతిన్న ప్రాంతాల్లో సహాయక చర్యలు, పునర్నిర్మాణం కోసం ఉపయోగించనున్నారు. సూళ్లూరుపేట ఆర్డీఓ శ్రీమతి కిరణ్మయి ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



**టి హెచ్ కె ఇండియా పరిశ్రమచే అంబులెన్స్ విరాళం..**

సీఎస్ఆర్ చొరవలో భాగంగా, శ్రీసిటీలోని లీనియర్ మోషన్ గైడ్‌లను ఉత్పత్తి చేసే ప్రముఖ జపనీస్ పరిశ్రమ టి హెచ్ కె ఇండియా, రూ.29 లక్షల విలువైన అంబులెన్స్‌ను శ్రీసిటీ ఇండస్ట్రియల్ ఏరియా లోకల్ అథారిటీ (ఐఎఎల్ఎ)కి విరాళంగా ఇచ్చింది. దీనిని లాంఛనంగా పరిశ్రమల శాఖ కార్యదర్శి ద్వారా ఐలా కు అందజేశారు.

## రైతు సమస్యల పరిష్కామే రెవెన్యూ సదస్సుల ధ్యేయం



**పెద్దపంజాణి, మేజర్‌న్యూస్:** మండలంలోని తుర్లపల్లె పంచాయితీ గ్రామ సచివాలయ ఆవరణలో గురువారం తహసిల్దార్ రమేష్ బాబు అధ్యక్షతన రెవెన్యూ సదస్సును నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పలువురు రైతులు భూ సమస్యలపై అధికారులకు అర్జీలు అందజేశారు. భూ సమస్య దరఖాస్తులు పరిష్కార దిశలోని రెవెన్యూ సదస్సుద్వారా పరిష్కార మార్గాలు చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సర్వేయర్, వీఆర్వో సుబ్రహ్మణ్యం ఆచారి, దేవాదాయ శాఖ అధికారులు వీర కుమార్, ఎస్వి జగదీష్, వీఆర్వోలు ఉమాశంకర్, రాజన్న,శంకర, కవిత, గీత, రెవిన్యూ, గ్రామ సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## డియూ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమం



**గుడిపల్లి, మేజర్ న్యూస్:** మండలంలోని ద్రావిడ విశ్వవిద్యాలయంలో గురువారం డియు స్పోర్ట్స్ క్లబ్ ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ద్రావిడ విశ్వవిద్యాలయం రిజిస్ట్రార్ ఆచార్య డా.కిరణ్ కుమార్ పాల్గొన్నారు. ముఖ్యంగా యువతలో దాగివున్న కళలను వెలికి తీయాలని ఉద్దేశ్యంతో ద్రావిడ విశ్వవిద్యాలయం స్పోర్ట్స్ క్లబ్ వారు ఏర్పాటు చేసినట్లు అదేవిధంగా ముఖ్యంగా యువత ప్రస్తుత కాలంలో వివిధ అసాంఘిక కార్యకలాపాలకు వారి ఆలోచనలను మళ్ళిస్తూ వారి జీవితాన్ని ప్రశ్నార్థకంగా మార్చుకుంటున్నారని అలాంటివారిని ఇలాంటి కార్యక్రమాల ద్వారా వారిలో ఉన్నటువంటి ప్రతిభను వారికి తెలియపరుస్తూ వారి ఆశయాలకు బాటలు వేసే విధంగా ఓ చిన్నపాటి సందేశాన్ని వారికి అందించాలని డియు స్పోర్ట్స్ క్లబ్ వారు ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రిజిస్టర్ డా. కిరణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి ముఖ్య కారణం క్లబ్ సభ్యులు సంపత్ ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ద్రావిడ విశ్వవిద్యాలయం బోధన,బోధనేతర సిబ్బంది, వారి పిల్లలు కూడా పాల్గొనడం కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని, విద్యార్థులు, డియు స్పోర్ట్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

## టీడీపీ నాయకుల ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం



**పుంగనూరు, మేజర్ న్యూస్:** పుంగనూరు నియోజకవర్గ ఇంచార్జ్ చల్లా రామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలు పురస్కరించుకొనిపుంగునూరు పట్టణ నాయకులు గురువారం రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు వారు మాట్లాడుతూ మా నాయకుడు చల్ల రామచంద్ర రెడ్డి ఆయురారోగ్య ఐశ్వర్యాలతో మరెన్నో జన్మదిన వేడుకలు జరుపుకోవాలని ఈ రక్తంఆపదలో ఉన్న పదిమందికి ఉపయోగపడాలని ఆయన జన్మదిన సందర్భంగా రక్తదానం చేస్తున్నామన్నారు ఈ కార్యక్రమంలో సయ్యద్ సుహేల్ బాష, ఆర్ వి టి బాబు, సివిరెడ్డి, సద్దాం, బిసి సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

## స్కూటర్ ఢీ కొని ఉపాధ్యాయుడి మృతి



**పూతలపట్టు మేజర్‌న్యూస్:** పూతలపట్టు –కడప జాతీయ రహదారి తేనేపల్లి సచివాలయం వద్ద స్కూటర్ ఢీకొని సిద్దయ్య శెట్టి (62) మృతి చెందాడు వివరాలు. ఐరాల మండలం పత్తిపాటి వారి పల్లికి చెందిన సిద్దయ్య శెట్టి తలుపుల పల్లె ఉన్నత పాఠశాలలో బయాలజీ ఉపాధ్యాయుడిగాపని చేస్తున్నాడు.గురువారం ఎగ్జామ్స్ ప్రశ్నా పత్రాలు పూతలపట్టు పోలీస్ స్టేషన్ నుండి స్కూటర్లో తలుపులపల్లికి తీసుకొస్తుండగా తేనెపల్లి సచివాలయం వద్ద ఇంజనీరింగ్ విద్యార్థులు స్కూటర్ పై వస్తున్న సిద్దయ్య శెట్టి స్కూటర్ని వేగంగా ఢీకొన్నారు. దీంతో సిద్దయ్య తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతన్ని చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లారు. పరిస్థితి విషమించడంతో చీలాపల్లె సిఎంసికి తరలించారు. అకడ్ర చికిత్స పొందుతూ మృతి చెందాడు. సిద్దయ్య శెట్టి ఈ ఏడాది ఉత్తమ ఉపాధ్యాయుడిగా అవార్డు తీసుకున్నాడు. ఫిబ్రవరి 2025 రిటైర్మెంట్ కావలసి ఉంది. ఇతనికి భార్య, ఇద్దరు కూతుర్లు ఉన్నారు. సీఐ కృష్ణమోహన్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నాడు.

## కర్నాటక మద్యం స్వాధీనం... వ్యక్తి అరెస్టు



**చౌడేపల్లి మేజర్‌న్యూస్ :** మండలంలోని పెద్దయల్లకుంట్లకు చెందిన పూల వెంకటప్ప కుమారుడు పూల రాజప్ప అక్రమంగా తరలిస్తున్న అక్రమ మద్యంను పోలీసులు స్వాధీనం చేసుకునారు. మద్యంతో వస్తున్న రాజప్పను చౌడేపల్లి పోలీసులు చాకచక్యంగా పట్టుకుని అరెస్టు చేసి ఇతని పై కేసు నమోదు చేసి రిమాండుకు తరలిస్తున్నట్లు ఎస్సై నాగేశ్వర్ రావు తెలియజేశారు.

## దివ్యాంగులకు దుస్తుల పంపిణీ



**గూడూరు రూరల్ మేజర్‌న్యూస్ :** వీరభద్రస్వామి దేవస్థానం నందు సనిసెట్టి వెంకట శ్రీధర్ జ్ఞాపకార్థం కుటుంబ సభ్యులు దాతలుగా వ్యవహరించారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిదిగా సనిసెట్టి వెంకట సుబ్బమ్మ విచ్చేసి దివ్యంగులకు దుస్తులు అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో మలిశెట్టి సాయి,తిరుపతిస్వామి రెడ్ సంస్థ సభ్యులు జానా సుధీర్, కోడిపర్తి శ్రీధర్, మెదురు శ్రీనివాస ఆచారి,పల్లం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

# పామంజీలో భూస్వాముల ఆక్రమణలోని పేదల భూములు వెలికి తీయండి

**- బీజేపీ గూడూరు నియోజకవర్గ కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి**

**- మొబైల్ ద్వారా ఎమ్మెల్యే పాశం సందేశం**



**వాకాడు, మేజర్ న్యూస్:** ఎన్నో ఏళ్లగా పేదల భూములను భూస్వాములు అనుభవిస్తున్నారని పేదల భూములను వెలికి తీయాలని గూడూరు నియోజకవర్గ బిజెపి కన్వీనర్ పాపారెడ్డి పురుషోత్తం రెడ్డి రెవిన్యూ అధికారులను కోరారు. గురువారం వాకాడు మండలం వాలమేడు పంచాయతీ పరిధిలోని పామంజి గ్రామంలో సర్పంచ్ శంకరమ్మ అధ్యక్షతన రెవెన్యూ సదస్సు కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా రెవెన్యూ సదస్సులో హాజరైన ప్రజలు ను ఉద్దేశించి శాసనసభ్యులు డాక్టర్ పాశం సునీల్ కుమార్ మొబైల్ ద్వారా మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాలవల్లన తాను రాలేకపోయినందుకు క్షమాపణ ప్రజలకు తెలుపుతున్నాను అన్నారు ముఖ్యమైన ఈ సందేశంలో పామంజి గ్రామంలో వందలాది ఎకరాలు భూ కబ్జా చేసుకుని భూస్వాములు ఎన్నో ఏళ్లుగా భూస్వాములు అనుభవిస్తున్నారని నా దృష్టికి వచ్చిందని, త్వరలోనే ఆ భూములను వెలికి తీసి పేదలకు ఇవ్వడం జరుగుతుందన్ని సెల్ ద్వారా ప్రజలకు ఎమ్మెల్యే తెలియజేశారు. అనంతరం పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ పెద్ద భూస్వాములు వందలాది ఎకరాలు ఆక్రమణలో ఉన్నాయని, రెవిన్యూ అధికారులు గుర్తించి వెలికి తీయాల్సిన అవసరం ఉందన్నారు, ఎన్నో ఏళ్లుగా పేదలకి చెందాల్సిన ప్రభుత్వ భూములను రాజకీయంగా, దౌర్జన్యంగా అనుభవిస్తు న్నారన్నారు. వెంటనే రెవెన్యూ అధికారులు స్పందించి ఆ భూములను స్వాధీన పరుచుకోవాలని సభాముఖంగా పురుషోత్తం రెడ్డి కోరారు.తాసిల్దార్ రామయ్య మాట్లాడుతూ ఈ ప్రాంతంలో ఉన్నటువంటి ప్రభుత్వ భూములను స్పష్టంగా గుర్తించి సర్వే చేయిస్తామన్నారు, ఉన్నత అధికార దృష్టికి కూడా తీసుకెళ్తానన్నారు. రెవెన్యూ సదస్సులో వచ్చినటువంటి అర్జీలను వెంటనే పరిష్కరించడం జరుగుతుందన్నారు. ఈ సదస్సులో ఎంపీడీవో అన్నపూర్ణ రావు, మండల సర్వేయర్ శకుంతల, ఇన్చార్జి విఆర్ఓ శ్రీనివాసులు, నాయకులు సన్నా రెడ్డి విజయ్ శేఖర్ రెడ్డి,పేట శ్రీహరి, శివ కోటి, బాలచంద్ర శెట్టి, తూపిలి ఆయకట్టు వైస్ చైర్మన్ తూపిలి చంద్రారెడ్డి, మాజీ జడ్పిటిసి సభ్యులు బత్తిన న ప్రమీల, కుంచం దయాకర్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది నాయకులు ఉన్నారు.

## భూ సమస్యల పరిష్కారమే ధ్యేయంగా రెవెన్యూ సదస్సులు




**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలలోని ఆమినిగుంట సచివాలయం వద్ద జరిగిన రెవెన్యూ సదస్సుకు డిప్యూటీ తహశీల్దార్ మాధవి హాజరైనారు. ఈ సందర్భంగా డిప్యూటీ తహశీల్దార్ మాట్లాడుతూ భూసమస్యల పరిష్కారమే ధ్యేయంగా భూములకు,కుల ధ్రువీకరణ, ఆదాయ ధ్రువీకరణ, సర్వే సంబంధించిన సమస్యలను పరిష్కరించే దిశలో ఒక నిర్దేశిత ప్రణాళికతో రెవెన్యూ సదస్సులను నిర్వహించడానికి షెడ్యూల్ తయారు చేశామని పేర్కొన్నారు. ఈ సదస్సుల సందర్భంగా సంబంధిత శాఖల అధికారుల బృందం ప్రతి రెవెన్యూ గ్రామాన్ని సందర్శించి ఫ్రీహోల్డ్, సెక్షన్ 22ఏ తదితర రెవెన్యూ సమస్యలను పరిష్కరించే దిశలో అధికార యంత్రాంగం గ్రామ స్థాయిలో అందుబాటులో ఉండి పరిష్కార దిశగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రెవెన్యూ సదస్సుల సందర్భంగా స్వీకరించే ఫిర్యాదులన్నిటినీ రియల్ టైమ్ గవర్నెన్ సొసైటీ రూపొందించిన గ్రీవెన్స్ రిడ్రెసల్ పోర్టల్లోని ప్రత్యేక విండోలో ఆన్‌లైన్లో నమోదు చేయడం జరుగుతుందని పేర్కొన్నారు.అనంతరం గ్రామస్తుల నుండి పిర్యాదులు స్వీకరించారు. మొత్తం 29 పిర్యాదులు అందాయని ఆవిడ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశం నాయకులు జంపాల శ్రీనివాసులు నాయుడు, రెవిన్యూ ఇన్పెక్టర్ భారతి, మండల సర్వేయర్ గుణశేఖర్, విఆర్ఓలు మల్లికార్జున రెడ్డి, వెంకట్రమణ, రవినాయక్, విజయకుమార్ రెడ్డి, శ్రీజ, మంజుల, రెడ్డెప్ప, జ్యోతి, సుప్రియ, సుగుణమ్మ, యశోధ, సర్వేయర్లు, మణి, మోహన్ సిబ్బంది, దేవాదాయ శాఖ, అటవీ శాఖ, రిజిస్ట్రేషన్ శాఖ రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రాష్ట్ర ఎంఎస్ఎంఈ చైర్మన్‌ని కలిసిన జనసేన నాయకుడు



**ఐరాల మేజర్‌న్యూస్:** విజయవాడ నగరంలో ఉన్న ఆంధ్రప్రదేశ్ సూక్ష్మ,స్థూల, మధ్య పరిశ్రమల ప్రధాన కార్యాలయంలో ఎంఎస్ ఎంఈ ఆంధ్ర రాష్ట్ర చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్‌ని మర్యాద పూర్వకంగా కలిసిన చిత్తూరు జిల్లా జనసేన నాయకులు ఎం మహేష్ స్వేరో చైర్మన్‌ని కలిసినారు. ఈసందర్భంగా ఎం మహేష్ స్వేరో మాట్లాడుతూ జనసేన పార్టీ సీనియర్ నాయకులు, మేధావి, బహు ప్రజ్ఞాశీ తమ్మిరెడ్డి శివశంకర్ ను కలవడం చాలా సంతోషంగా ఉందని ఆయన సేవలు జనసేన పార్టీకి చాలా ముఖ్యమని ఇలాంటి గొప్ప నాయకుడు, అనుభవశీలి ఎంఎస్ఎంఈ చైర్మన్ అవ్వడం ద్వారా ఈ రాష్ట్రంలో సూక్ష్మ,స్థూల,మధ్య పరిశ్రమలను ఎక్కువ తీసుకువచ్చి పునరుత్తేజంతో, పరిశ్రమల స్థాపనలో రాష్ట్రం ముందడుగు వేయబోతుందని ఆకాంక్షిస్తున్నామని తెలిపారు. తమ్మిరెడ్డి శివశంకర్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సూక్ష్మ, మధ్య పరిశ్రమలు రెట్టింపు స్థాయిలో ఏర్పాటై ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం పారిశ్రామిక అభివృద్ధి వైపు పరుగులు వేయాలని కోరుతున్నామని తెలిపారు.

## సీఐ హనుమంతప్ప టీంకు ఏబిసిడి అవార్డు



**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉత్కంఠ భరితమైన డ్రమ్ములో శవం కేసులలో ఉత్తమ పనితీరును కనపరిచిన పోలీస్ అధికారులకు రాష్ట్ర పోలీస్ శాఖ ప్రతిష్టాత్మక ఏబిసిడి అవార్డును డిజిపి ద్వారక తిరుమల రావు చేతుల మీదుగా డీఎస్పీ శ్రీనివాసరెడ్డికి, సీఐ యస్.హనుమంతప్పకి,సీఐ డి.మస్తాన్ వలికి,హెడ్ కానిస్టేబుల్ వై.లక్ష్మన్నకి, కానిస్టేబుల్ యన్.ఆగస్టన్,డి.మల్లికార్జున కి,హెూంగార్డు గోవర్ధన్ సింగ్ కు విజయవాడలో డిజిపి ఆఫీసులో అవార్డులు అందజేశారు. గత జులై 28వ తేదీన డ్రమ్ములో గుర్తు తెలియని శవం ఆస్పరి మండల పరిధిలోని చిన్నహొతూరు గ్రామంలో బయటపడింది. డీజీపీ ఆదేశాల మేరకు,జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు డీఎస్పీ శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సిఐ హనుమంతప్ప టీం ఈ కేసులో ఎలాంటి చిన్న క్లూ లేకపోయినప్పటికీ 48 గంటలలో కేసును చేదించడం. వారంలోపే నిందితులను గత నెల ఆగస్టు 5వ తేదీన అరెస్టు చేసి రిమాండ్‌కు పంపించడం జరిగింది. ఈ కేసు పురోగతిలో ఉత్తమ పనితీరును కనపరిచిన సీఐ హనుమంతప్ప టీమ్‌కు రాష్ట్ర డిజిపి,కర్నూలు జిల్లా ఎస్పీ,డీఎస్పీ శ్రీనివాసరెడ్డి, ఆస్పరి మండల ప్రజలంతా కృతజ్ఞతలు తెలియజేశారు. సిఐ హనుమంతప్ప చరవాణిలో మాట్లాడుతూ ఈరోజు నాకు చాలా సంతోషంగా ఉందని,ఈ కేసు విషయంలో నిద్రలేని రాత్రులు గడిపానని,మన పనితీరును పై అధికారులు గుర్తిస్తారని అనడానికి ఈ కేసు ఒక నిదర్శనమని,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అందించిన ఏ బి సి డి అవార్డుతో నాకు ఇంకా బాధ్యత పెరిగిందని,ప్రజలకు సేవలు అందించడంలో ఎల్లవేళలా విధినిర్వహణలో అప్రమత్తుడనై ఉంటానని వారు తెలియజేశారు. నాకు అవార్డు ఇచ్చిన తన పైస్థాయి అధికారులు అందరికీ,తనకు సహకరించిన పోలీసు సిబ్బందికి,ప్రతి విషయంలో తనకు సహకారం అందించిన ఆస్పరి మండల ప్రజలకు కృతజ్ఞతలు తెలియజేశారు.

## బీజేపీ జిల్లా అధ్యక్షున్ని సన్మానించిన మండల నాయకులు

**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** పుంగనూరు నియోజక వర్గంలోని కల్లూరులో జరిగిన భారతీయ జనతా పార్టీ కార్మకర్తల సమావేశంలో చౌడేపల్లి మండలాధ్యక్షులు కడియాల మనోహర్, యువమోర్చా కన్వీనర్ గంధోడి ప్దవీణ్ కుమార్, కె.రెడ్డెప్ప, శేఖర్, రత్నయ్య తదితరులు బీజేపీ జిల్లా అధ్యక్షులు జగదీశ్వర్ నాయుడును దుశ్శాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమం లో జిల్లా ప్రధాన కార్యదర్శి అట్లూరి శ్రీనివాస్, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి రవికుమార్, ఆయూబ్ ఖాన్, మల్లిక, లోకేష్ అధిక సంఖ్యలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.



## క్రీడా పోటీల్లో శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ విద్యార్థుల ప్రతిభ



**తిరుపతి బ్యూరో, మేజర్‌న్యూస్:** పలమనేరులో రెండు రోజులపాటు జరిగిన రీజినల్ ఇంటర్ పాలిటెక్నిక్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2024-25 లో తిరుపతిలోని శ్రీ పద్మావతి మహిళా పాలిటెక్నిక్ కళాశాల ఓవరాల్ గేమ్స్ ఛాంపియన్ గా నిలిచింది. ఖో ఖో, టేబుల్ టెన్నిస్ సింగిల్స్, డబుల్స్, చెస్, బాడ్మింటన్ డబుల్స్ లో విన్నర్స్ గా, వాలీబాల్ రన్నర్స్ గా, షాట్ పుట్ లో రన్నర్ గా, రన్నింగ్స్ 100 మీ థర్డ్, 200 మీ సెకండ్, 400 మీ సెకండ్, ట్రిబుల్ జంప్ లో థర్డ్ ప్లేస్ లో ఇలా అన్ని క్రీడాంశాలలో ప్రతిభ చాటి ఓవరాల్ ఛాంపియన్‌గా నిలిచింది. విజయం సాధించిన విద్యార్థులను టీటీడీ విద్యాశాఖాధికారి డాక్టర్ వై.నాగరాజు నాయుడు, కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.అసుంత, కళాశాల సిబ్బంది అభినందించారు.

## జాతీయ విద్యుత్ ఇందన పొదుపు వారోత్సవాలు ర్యాలీ



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** ఆంధ్రప్రదేశ్ దక్షిణ ప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ ఈ నెల డిసెంబరు 14 వ తేదీ నుండి 20 వ తేదీ వరకు జాతీయ విద్యుత్ ఇందన పొదుపు వారో త్సవాలు నిర్వ హించడం జరిగింది. ఇందులో భాగంగా గురువారం ఉదయం తిరుపతి ఎస్‌ఈ ఆపరేషన్ సురేంద్ర నాయుడు ఆధ్వర్యంలో అధికారులు, సిబ్బందితో ర్యాలీ నిర్వ హించారు. ఈ ర్యాలిని ముందుగా ఎస్. ఈ ఆపరేషన్ నుండి ప్రారంభించి స్థానిక ఆర్.డి.ఓ కార్యాలయం వరకునిర్వహించడంజరిగింది. ఈ ర్యాలీ లో కరెంటు ఆదా చేద్దాం భావితరాలకు బరోసానిద్దం అంటూ బ్యానర్‌లు మరియు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేశారు. ఈ ర్యాలీలో వారు మాట్లాడుతూ ఈ సందర్భంగా కరెంటునీ ఎలా ఆదా చేసుకోనీ ఉపయోగించుకోవాలని వాటి ఆవశ్యకత ను గురించి ప్రజలకు, రైతులకు, వినియోగదారులకు అవగాహన కల్పించడం జరిగింది. ఎస్‌ఈ ఆపరేషన్ సురేంద్ర నాయుడుతో పాటు టౌన్ డివిజన్ విద్యుత్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ విన్న కోటి చంద్ర శేఖర్ రావ్, రూరల్ డి.ఈ వాసు రెడ్డి, డి.ఈ.టీ వాసవి లత విద్యుత్ ఏడిలు, ఏఈలు, ఎస్‌ఈ ఆపరేషన్ మరియు టౌన్ డివిజన్ రూరల్ డివిజన్ విద్యుత్ సిబ్బంది తదితరలు పాల్గొని ర్యాలీ ను విజయవంతం చేయడం జరిగింది.

## తిరుమలకు భక్తుల పాదయాత్ర



**చౌడేపల్లి మేజర్‌న్యూస్:** మండలంలోని శెట్టిపేట గ్రామపంచాయతి కి చెందిన 40 మంది భక్తులు 41 రోజులు గోవిందమాల ధరించి, నలబై ఒక్క రోజు చన్నీటి స్నానమాచరించి, అనునిత్యం గోవింద నామస్మరణలో, స్థానిక వినాయకుని ఆలయం వద్దే భక్తి శద్దలతో ఇళ్ళకు సైతం వెళ్ళకుండా ఖఠోర దీక్షతో, భక్తిశ్రద్దలతో శెట్టిపేటలో గురువారం ఇరుముడులు ధరించి తిరుమలకు పాదయాత్ర గా వెళ్ళడం జరిగింది. వీరితో పాటుగా వీరి కుటుంబ సభ్యులు కూడా పాదయాత్రగా వెళ్ళడం గమనార్హం. ఈ పాదయాత్రకు స్థానిక నాయకులు అన్నదానం ఏర్పాటు చేశారు.

## కిడ్నీ బాధితులకు మందుల పంపిణీ



తిరుపతి ప్రెస్ క్లబ్, మేజర్ న్యూస్: గురువారం స్థానిక డాలర్స్ గ్రూప్ ఆఫ్ కంపెనీస్ కార్యాలయం నందు డాలర్స్ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీ వెంకటేశ్వర ఏపీ స్టేట్ కిడ్నీ పేషెంట్స్ అండ్ హెల్పర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వెంకట్రామయ్య అధ్యక్షతన కిడ్నీ బాధితులకు ఉచితంగా మందుల పంపిణీ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాలర్స్ గ్రూప్స్ అధినేత దివాకర్ రెడ్డి సతీమణి మౌనిక హాజరయ్యి ఆమె చేతుల మీదుగా కిడ్నీ పేషెంట్లకు మందులను అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరామయ్య మాట్లాడుతూ..గత 14 సంవత్సరాలుగా తాను డయాలసిస్ చేసుకుంటూ, తోటి కిడ్నీ బాధితులకు ఉచితంగా మందులు ఇంజక్షన్లు ఇప్పించడం జరుగుతోందని అన్నారు. ఈ ఉచిత మందుల పంపిణీకి ఆర్థికంగా సహాయ సహకారాలు అందించిన డాలర్స్ దివాకర్ రెడ్డికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలుపుతున్నానని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఓబిసి వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు వేపంజేరి దేవానందం, ఆముదాల లక్ష్మమ్మ, సునీత, కృష్ణవేణి రేవతి, లీగల్ సర్వీస్ ఏవి.మహాలక్ష్మి మరియు కిడ్నీ బాధితులు పాల్గొన్నారు.

## తిరుపతిలో మహిళ దారుణహత్య



**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** తిరుపతి అలిపిరి పోలీస్ స్టేషన్ పరిధిలో సింగాలగుంటలో నివాసముంటున్న తన అక్క బావ మధ్య గొడవలకు బావ తల్లి ముఖ్య కారణమని భావించిన విజయకృష్ణ బావ తల్లి అయిన దాక్షాయిని (55) పై అర్ధరాత్రి కత్తితో దాడిచేశాడు విజయకృష్ణ. గాయపడిన దాక్షాయిని ని ఓ ప్రైవేటు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు, చికిత్స పొందుతూ ఆమె మృతి చెందింది, విషయం తెలుసుకున్న అలిపిరి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకొని విచారణ చేపట్టారు, దాక్షాయిని బంధువుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయనున్న అలిపిరి సిఐ రామకిషోర్.



## విద్యుత్ పొదుపు ను పాటిద్దాం భావితరాలకు వెలుగునిద్దాం

**- ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఇస్మాయిల్ అహ్మద్**

**చిత్తూరు అర్బన్, మేజర్ న్యూస్:** విద్యుత్ పొదుపును పాటించి భావితరాలకు వెలుగునిద్దామని ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్ ఈ ఇస్మాయిల్ అహ్మద్ తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఇంధన పరిరక్షణ మిషన్ ఇందన శాఖ ఆధ్వర్యంలో ఈనెల 14 నుండి 20 వరకు జరుగుతున్న జాతీయ ఇందన పొదుపు వారోత్సవాల భాగంగా గురువారం జిల్లా కేంద్రంలో వివేకానంద విగ్రహం నుండి గాంధీ సర్కిల్ వరకు విద్యుత్ శాఖ ఉద్యోగులు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ ఈ మాట్లాడుతూ ఇంధన పొదుపుపై ప్రజల్లో అవగాహన కల్పించడానికి ఈ వారోత్సవాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో ఈ ఈ మునిచంద్ర, డి ఈ లు, ఎ ఈ లు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవం వేడుకలు

**పలమనేరు, మేజర్ న్యూస్ :** ఆశాజ్యోతి దివ్యాంగుల పేద ప్రజల సేవా సమితి వారి ఆధ్వర్యంలో డిసెంబర్ నెల 65వ అంతర్జాతీయ దివ్యాంగుల దినోత్సవ వేడుకలు ఈనెల 24వ తేదీనిర్వహిస్తారు. పట్టణంలో గత రెండు సంవత్సరాలుగా దివ్యాంగులు నిరుపేదలు అనాధలను ఆదుకోవడం లక్ష్యంగా వారి ఆరోగ్య ఆర్థిక సాంఘిక సమస్యలకు తమ వంతు సేవలు అందించడానికి నిస్వార్థంగా ముందుకు వచ్చిన స్వచ్ఛంద సేవకులతో రూపుదిద్దుకోబడిన సంస్థ ఆశాజ్యోతి దివ్యాంగుల పేద ప్రజల సేవాసమితి సంస్థ. ఈ కార్యక్రమానికి నియోజకవర్గ పరిధిలోని దివ్యాంగులు నిరుపేదలు ముఖ్య అతిథులు ప్రతి ఒక్కరూ తప్పకుండా హాజరై ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

## నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ మీడియా వెల్ఫేర్ సెక్రటరీగా షేక్ ఆసీఫ్



**కోట, మేజర్ న్యూస్:** పట్టణానికి చెందిన సీనియర్ జర్నలిస్ట్ షేక్ ఆసిఫ్ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ తిరుపతి జిల్లా మీడియా వెల్ఫేర్ సెక్రటరీ (క్రైమ్-వైలెన్స్-కరప్షన్ విభాగం)గా నియమితులైనారు. నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ నుండి నియామక ఉత్తర్వులు అందుకొన్నారు. నియామక పత్రాలు అందుకున్న సందర్భంగా ఆసిఫ్ మాట్లాడుతూ నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ చైర్మన్ డాక్టర్ సంపత్ కుమార్ తో పాటు కౌన్సిల్ నాయకులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. భారతదేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని నీతి ఆయోగ్, మినిస్ట్రీ ఆఫ్ కార్పొరేట్ ఎఫైర్స్, మినిస్ట్రీ ఆఫ్ సోషల్ జస్టిస్ అండ్ ఎంపవర్మెంట్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియాచే నేషనల్ హ్యూమన్ రైట్స్ కౌన్సిల్ రిజిస్టర్ కాబడిందన్నారు . ఈ సందర్భంగా తిరుపతి జిల్లా వ్యాప్తంగా పలువురుఅసీఫ్ కు అభినందనలు తెలిపారు.

## సంగం డెయిరీ కుర్చీలు పంపిణీ



శాంతిపురం, మేజర్ న్యూస్: కడపల్లి లోని అంబేద్కర్ గురుకుల పాఠశాలకు గురువారం సంఘం డైరీ రీజనల్ మేనేజర్ వైపి వెంకటేశ్వర్లు చేతుల మీదుగా 30 వేల రూపాయల విలువగల కుర్చీలను అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా శాంతిపురం మండల అధ్యక్షులు విశ్వనాథ పాల్గొన్నారు. గురుకుల పాఠశాలకు కుర్చీలు అవసరమని తమకు తెలుపగా విద్యార్థులకు అదే విధంగా అధ్యాపకులకు ఉపయోగపడుతుందని ఉద్దేశ్యంతో సంఘం డైరీ చైర్మన్, పొన్నూరు తెలుగుదేశం పార్టీ శాసనసభ్యులు ధూళిపాల నరేంద్ర వారి ఆదేశానసారం పాఠశాలకు కుర్చీలను అందించడం జరిగిందని డా. వైపి వెంకటేశ్వర్లు తెలిపారు. తమ పాఠశాలకు కుర్చీలు వితరణ చేసినందుకు పాఠశాల ప్రిన్సిపల్ సంఘం డైరీ వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిస్టిక్ కోఆర్డినేటర్ పద్మజ, సంఘం డైరీ మేనేజర్ శ్రవణ్ కృష్ణ, శ్రీనాథ్ పాల్గొన్నారు.

## నేటి నుండి 29 వరకు ఖాదీ మహోత్సవం ఎగ్జిబిషన్

**: కె వి ఐ సి డిప్యూటీ సి ఈ ఓ మదన్ కుమార్ రెడ్డి**



**తిరుపతి రూరల్, మేజర్ న్యూస్:** ఈ నెల 20 నుండి 29 వరకు ఖాదీ మహోత్సవం ఎక్సిబిషన్ నిర్వహణ జరుగుతుందని ఈ అవకాశాన్ని తిరుపతి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకుని ఖాదీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ డిప్యూటీ సి ఈ ఓ మదన్ కుమార్ రెడ్డి అన్నారు. గురువారం మధ్యాహ్నం స్థానిక శిల్పారామం నందు రాష్ట్ర స్థాయి మార్కెటింగ్, పీఎం ఈ జి పీ ఎక్సిబిషన్ ఏర్పాటుపై ఖాదీ అండ్ విలేజ్ ఇండస్ట్రీస్ కమిషన్ డిప్యూటీ సి ఈ ఓ విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా కె వి ఐ సి డిప్యూటీ సి ఈ ఓ మాట్లాడుతూ.. ఈ నెల 20 నుండి 29 వరకు ఖాదీ మహోత్సవం ఎక్సిబిషన్ నిర్వహణ జరుగుతుందని ఈ అవకాశాన్ని తిరుపతి జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకుని ఖాదీ ఉత్పత్తులను ప్రోత్సహించాలని అన్నారు. పీ ఎం ఈ జి పీ , ఖాదీ రెండు యూనిట్ లు ద్వారా శిల్పారామంలో 100 స్టాల్స్ ఏర్పాటు తో గ్రామ పరిశ్రమలు ద్వారా , ఖాదీ ఉత్పత్తులతో తయారు చేసిన వస్తువులు ప్రదర్శన, ఖాదీ ఉత్పత్తులు, గ్రామీణ, హస్తకళలు, కలంకారీ, తోలు ఉత్పత్తులు, పీ ఎం ఈ జి పీ ఉత్పత్తులు ప్రదర్శన ఉంటుందని తెలిపారు. ఈ సంస్థ సూక్ష్మ, చిన్న మద్య తరహా ఎంటర్ ప్రైజెస్ క్రింద 1956 లో ఏర్పాటు అయిన సంస్థ అని దీని ద్వారా గ్రామీణ ఉత్పత్తులు , ఖాదీ ఉత్పత్తులను ప్రోమోట్ చేయడం ద్వారా గ్రామీణ ఉద్యోగ కల్పన ముఖ్య ఉద్దేశమని అన్నారు. తిరుపతి, జిల్లా ప్రజాలలందరు ఈ ఖాదీ మహోత్సవాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అనంతరం ఖాదీ మహోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కె వి ఐ సి డైరెక్టర్ ఎస్. గ్రీప్, ఎ డి కోటి రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## అరగొండలో వ్యవసాయ రైతు సదస్సు



**ఐరాల, మేజర్‌న్యూస్:** తవణంపల్లి మండలంలో చిత్తూరు ఏరువాక కేంద్రం ఆధ్వర్యంలోని అరగొండ గ్రామంలో తిరుపతి వ్యవసాయ కళాశాల విద్యార్థులు గురువారం ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన అందరినీ అకట్టుకుంటుంది. గ్రామీణ కృషి అనుభవం కార్యక్రమంలో భాగంగా చిత్తూరు ఏరువాక కేంద్రానికి అను సంబంధించిన విద్యార్థులు పవనంపల్లి మండలంలోని అరగొండ దిగువమాగం చెర్లోపల్లి గ్రామాలలో మూడు నెలల పాటు రైతులలో రైతులతో కలసి వ్యవసాయం, అనుబంధ రంగాల కార్యక్రమాల్లో రియాజ్ ఏలకంగా పాల్గొని అనుభవాన్ని పొందారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా డాక్టర్ ఎంవి రమణ, ఎస్ వి కళాశాల, తిరుపతి డిఎంఓ మధుసూదన్ రెడ్డి, విశిష్ట అతిథి డాక్టర్ డి వి సుమతి, అసోసియేట్ డైరెక్టర్ ఆఫ్ రీసెర్చ్, చిత్తూరు సభాధ్యక్షులు డాక్టర్ బి సంధ్యారాణి, సమన్వయకర్త ఏరువాక కేంద్రం చిత్తూరు అతి డి వై రెడ్డి రాము, ఆచార్యులు, ఎస్ వి వ్యవసాయ కళాశాల, తిరుపతి జి ప్రవీణ్, ఆనం పల్లి మండలం వ్యవసాయ ప్రదర్శనలు విద్యార్థులు టెర్రస్ షర్మింగ్, హైడ్రోపోనిక్స్ మల్చింగ్ డ్రోన్ల వినియోగం, సమీకృత వ్యవసాయ పద్ధతులు అడవి పందుల నుండి పంటలను కాపాడుట బిందు తుంపర సేద్యం మొదలైన అంశాలను వివిధ రకాల మోడల్స్ ద్వారా అవగాహన కల్పించారు. మండల అగ్రికల్చర్ ఆఫీసర్ ప్రవీణ్ మాట్లాడుతూ రైతు లేరుకునే ఎస్ సమస్యలకు తగిన సూచనలు సలహాలను అందించారు.

## ఉమ్మడి జిల్లాలు ఫెన్సింగ్ జిల్లా జట్ల ఎంపిక

**తిరుపతి బ్యూరో, మేజర్ న్యూస్:** ఉమ్మడి జిల్లాలు ఫెన్సింగ్ సంఘం ఆధ్వర్యంలో గురువారం సాయంత్రం నాలుగు గంటలకి తిరుపతిలోని శ్రీ శ్రీనివాస స్పోర్ట్స్ కాంప్లెక్స్ వేదికగా సీనియర్. స్త్రీ పురుషుల ఫెన్సింగ్ జిల్లా జట్ల ఎంపికలు నిర్వహించారు. అందులో ప్రతిభ చూపిన క్రీడాకారులను ఎంపిక చేసి ఈనెల 21 నుండి 23వ తేదీ వరకు విజయవాడ పట్టణంలోని హాలు లో జరుగు రాష్ట్రస్థాయి అంతర్ జిల్లాల ఫెన్సింగ్ టోర్నీలో పాల్గొంటారని జిల్లా ఇన్చార్జి .పీ. గీత. తెలియజేశారు. ఈ ఎంపికల కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన జిల్లా ఒలంపిక్ సంఘం ప్రధాన కార్యదర్శి. శ్రీధర్ మాట్లారు.

## సచివాలయ సిబ్బందికి శిక్షణ

**పుంగనూరు, మేజర్ న్యూస్:** పట్టణంలోని ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నందు సచివాలయ సిబ్బందికి శిక్షణ కార్యక్రమాలు బుధవారం, గురువారం జరిగాయి ఈ కార్యక్రమం ఎంపీడీవో లీలా మాధురి అధ్యక్షతన నిర్వహించారు ఈ కార్యక్రమంలో డి ఎల్ డి ఓ శేషాద్రి మాట్లాడుతూ పంచాయతీ సచివాలయ సిబ్బంది గ్రామం అభివృద్ధి , మౌలిక వసతులరూపకల్పనలో భాగంగా స్వచ్ఛమైన తాగునీరు, పారిశుద్ధ్యం పై ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు ఈ కార్యక్రమంలో ఇరిగేషన్ అధికారులు ఎంపీడీవో సిబ్బంది పంచాయతీ రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



# అభివృద్ధిలో కుప్పం నియోజకవర్గాన్ని దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

### ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున మహిళలకు ఆర్థిక చేయూత అందిస్తాం

### కుప్పం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో అదనపు తరగతులను ప్రారంభించిన నారా భువనేశ్వరి



**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం మహిళలకు జీవనోపాధి కల్పించి ఆర్థికంగా బలోపేతమే చేయడమే లక్ష్యంగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్‌ను ప్రారంభించామని సీఎం చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి చెప్పారు. కుప్పం స్కిల్ డెవలప్మెంట్ సెంటర్లో అదనపు కోర్సులను భువనేశ్వరి ప్రారంభించారు. మహిళలు తయారు చేసిన జూట్ బ్యాగులు, పలు ఉత్పత్తులను పరిశీలించారు. స్కిల్ సెంటర్లో ఉన్న పరికరాలు, వాటి పనితీరు, ఉత్పత్తుల మార్కెటింగ్, తయారీ ఖర్చు, ఆదాయం తదితర విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా భువనేశ్వరి మాట్లాడుతూ ఇప్పటి వరకు కుప్పం స్కిల్ డెవలప్మెంట్ కేంద్రంలో 165 మంది శిక్షణ తీసుకున్నారు. ఎంత మంది మహిళలు వచ్చినా వారికి శిక్షణ ఇప్పించడానికి మేం సిద్ధంగా ఉన్నాం. ఈ శిక్షణా కేంద్రంలో శిక్షణ తీసుకున్న వారికి ఎన్టీఆర్ ట్రస్టు నుండి ఉచితంగా కుట్టు మిషన్ అందిస్తున్నాం. మహిళలు కుట్టిన వస్త్రాలు, ఉత్పత్తులకు మార్కెటింగ్ కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నాం. జ్యూట్ బ్యాగులు, గాజుల తయారీలోనూ శిక్షణ అందిస్తున్నాము. అలాగే ఉచితంగా డీఎస్సీ కోచింగ్‌తో పాటు మెటీరి యల్స్ కూడా ఇస్తున్నాం. ప్రస్తుతం ఈ డీఎస్సీ శిక్షణా కేంద్రంలో 150 మంది శిక్షణ పొందుతున్నారు. కుప్పం ఏరియా ఆస్పత్రిలో త్వరలో బ్లడ్‌బ్యాంక్ ఏర్పాటుకానుంది. ఎన్టీఆర్ ట్రస్టు ద్వారా ఇప్పటికే హైదరాబాద్‌లో సివిల్స్ కోచింగ్ సెంటర్ నిర్వహిస్తున్నాం. ఆసక్తి ఉన్నవారు ఎవరైనా అక్కడికి వచ్చి ఉచితంగా కోచింగ్ తీసుకోవచ్చు. కుప్పంలో పేద విద్యార్థులకు కోచింగ్ ఇచ్చేందుకు ఢిల్లీకి చెందిన క్రాక్ అకాడమీ ముందుకు వచ్చింది. త్వరలో అది కుప్పంలో ప్రారంభ మవుతుంది. కుప్పం నియోజక వర్గాన్ని అభివృద్ధిలో దేశానికే రోల్ మోడల్‌గా తీర్చిదిద్దుతామన్నారు.







# గంటాఊరు కాలనీలో ఒంటరి ఏనుగు హల్చల్

**పలమనేరు, మేజర్‌న్యూస్:** మండలంలోని ఘంటా ఊరు కాలనీ పొలాల్లో ఒంటరి ఏనుగు హల్చల్ చేసింది. కాలనీకి ఆనుకొని ఉన్న రైతు గోపీనాథ్ పండించిన వరి ధాన్యాన్ని అక్కడ ఉన్న తన నివాసంలో భద్రపరిచారు. ఒంటరి ఏనుగు రాత్రి పూట పంట పొలాల్లోకి వచ్చి మేత మేసుకుని వెళ్ళేది. గురువారం ఘంటా ఊరు సమీపాన ఉన్న పంట పొలాలపై ఒంటరి ఏనుగు దాడి చేసి ఇంటి తలపు కిటికీలను ధ్వంసం చేసింది. ఈ విషయాన్ని సంబంధిత ఎఫ్ఆర్ఓ నారాయణకు రైతు ఫోన్ ద్వారా సమాచారాన్ని అందించారు. వారు వెంటనే తమ సిబ్బందికి తెలిపి పొలాల వద్దకు చేరుకొని బాణాలు కాలుస్తూ ఒంటరి ఏనుగును సమీప అటవీ ప్రాంతంలోకి తరిమేశారు. రాత్రి సమయంలో బావుల వద్ద రైతులు ఎవరు నిద్రించ రాదన్నారు. మళ్లీ రాత్రిపూట ఒంటరి ఏనుగు మేతకు వస్తుందని, రైతులు పలు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు తెలిపారు. ఉదయం జరిగిన నష్టాన్ని ఫారెస్ట్ అధికారులు పరిశీ లించి ప్రభుత్వానికి నివేదికను పంపి రైతుకు పరిహారం అందించడానికి ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపిస్తామని వారు తెలియజేశారు.

# విధులకు హాజరు కావడంలో అంతా నా ఇష్టం

(మొదటిపేజీ తరువాయి)

బయోమెట్రిక్ వేసి విధులకు హాజరైనట్లు నమోదు చేసుకొని అనంతరం తన సొంత పనులలో నిమగ్నంమవుతున్న ఉన్న తీరు ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. ఈ ఉద్యోగి తీరును గమనించిన కొందరు సచివాల యంలో ఉన్న సహచర సిబ్బంది అంతర్జాలంలో చూసి కంగుతిన్నారు. ఈ ఘటన మండల ఉన్నతాధికారికి (సమాచారం అందజేశారు) ఫిర్యాదు చేయడంతో అధికారి హవాక్కయ్యారు.

**ఉద్యోగి వ్యవహార శైలి...** ఈ ఉద్యోగి కార్యాలయంలో పూర్తిస్థాయిలో అందుబాటులో లేకపోవడంతో లబ్ధిదారులు తీవ్ర ఇబ్బందులకు గురవుతు న్నారని విమర్శలు. సచివాలయంలో ఉన్న నోటీస్ బోర్డ్‌లో అధికారి చరవాణి నెంబర్ పొందుపరచడంతో లబ్ధిదారులు ఎవరైనా చరవాణిలో సమాచారం కొరకు సంప్రదిస్తే వారిపై అసహనం వ్యక్తం చేసే విధంగా వ్యవహరిస్తుందని, గట్టిక ప్రశ్నిస్తే వారి కుటుంబ సభ్యుల ద్వారా బెదిరింపులకు పాల్పడుతూ, వ్యవహరించడం, మరి కొందరిపై అయితే ఏకంగా ఎస్సీ కేసు నమోదు చేయిస్తానంటూ బహిరంగ బెదిరింపులకు పాల్పడుతుందని పలువురు లబ్ధి దారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవంగా ఈ ఉద్యోగి చేసే వింత పోకడ విధులకు కుటుంబ సభ్యులను, తన కుటుంబ సన్నిహితులను తీసుకు రావడం ఏంటని పలువురు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

**గతంలో ఈ ఉద్యోగి తీరు...** గతంలో కూడా ఈ ఉద్యోగి లబ్ధిదారులకు అందించే సేవలలో గ్రామ వాలంటీర్స్ చేత అవినీతికి పాల్పడ్డారని పలు ఆరోపణలు ఉన్నాయి. ప్రస్తుతం రాష్ట్రంలో నూతన ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నూతన పెన్షన్ల అర్హులు తీసుకోవాలన్న, సవరించాలన్న ఈ సేవలకు సంబంధించి వెల్ఫేర్ అధికారి విధులు అత్యంత ప్రాముఖ్యత ఎంతో ఉంది. సాధారణ విధులు సమయంలో ఈ ఉద్యోగి అందుబాటులో లేకపోవడంతో లబ్ధిదారులు సందేహాలు నివృత్తి చేసుకునేందుకు మండల స్థాయి అధికారు లను సంప్రదించాల్సిన పరిస్థితి నెలకొని ఉంది. అంతే కాకుండా సుమారు గత కొద్ది నెలలుగా వృద్ధాప్య వితంతు పెన్షన్ సంబంధించి మార్పులు చేర్పులు చేయాల్సిన ఉన్నప్పటికీ అవి ఏమి చేయకుండా నిమ్మకు నీరు ఎత్తినట్టు వివరిస్తుంది అని పలు ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ అధికారి తీరుతో లబ్ధిదారులే కాకుండా సహచర గ్రామ సచివాలయ ఉద్యోగులు కూడా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాస్తవానికి పెన్షన్ లబ్ధిదారులు ఎవరైనా మరణిస్తే ఆన్‌లైన్ ద్వారా తొలగించాల్సిన బాధ్యత ఈ అధికారి విధులు. కానీ అలా కాకుండా అందుకు విరుద్ధంగా ఉంటూ మూడు నెలలు పాటు కాలయాపన చేస్తూ వ్యవహరిస్తుందని ఆరోపణలు. ఇలా చేయడం ద్వారా మూడు నెలల అనంతరం మరణించిన వ్యక్తి స్థానంలో మరో వ్యక్తి దొంగ పెన్షన్లు రూపంలో లబ్ధి పొందే అవకాశం ఉంది. అసలే రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బోగస్ పెన్షన్లు ఏరివేతకు శ్రీకారం చుట్టిన విషయం విధితమే. ఈ తరహా శైలే వ్యవహరించడం ద్వారా నూతన అసలైన లబ్ధిదారులకు మొండి చెయ్యి చూపి అవకాశం ఉంది.

### కలెక్టర్ కార్యాలయంలో అండగా ఉన్న ఉన్నత అధికారి ఎవరు....?

ఈ ఉద్యోగికి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉండే ఓ ఉన్నత అధికారి అండదండలు మెండుగా ఉన్నాయని పలువురికి చెప్పుకుంటూ పబ్బం గడుపుకుంటుందని కార్యాలయంలో వినికిడి. ఈ తీరుతో కార్యాలయంలో తను ఆడింది ఆట పాడింది పాటగా వ్యవహరిస్తూ విధులు సక్రమంగా నిర్వర్తించకుండా విధులు ముగింపు సమయంలో కూడా బయోమెట్రిక్ వేయకుండా వెళ్లిపోవడమేంటంటూ పలువురు ఉద్యోగులు అంతర్గతంగా ప్రశ్నించుకుంటున్నారు.

### విధులు ముగింపు సమయంలో కానరాని బయోమెట్రిక్...

గడిచిన అక్టోబర్ నెలలో పని దినాలలో సాయంకాలం వేళ కనీసం పట్టమని పది రోజుల్లో కూడా ముగింపు బయోమెట్రిక్ వేసిన దాఖ లాలు ఆన్‌లైన్‌లో ఎక్కడ కనిపించట్లేదు. అదేంటని ఎవరైనా ప్రశ్నిస్తే ఫీల్డ్ పై ఉన్నానంటూ ఆవేశంతో కూడిన సమాధానం. ఇందులో కొందరి సిబ్బంది సహాయ సహకారం. గతంలో ఈ సచివాలయంలో విధులు నిర్వహించిన సచివాలయ కార్యదర్శి ఈ ఉద్యోగికి వత్తాసు పలుకుతూ వ్యవహరించడం ఘటనలు చోటుచేసుకున్నాయి. అనంతరం మా ఉద్యోగి బదిలీపై మరో సచివాలయంకి వెళ్లడంతో ఈ ఉద్యోగి నిర్లక్ష్యపు విధులు ఒక్కొక్కటిగా బయట పడుతున్నాయి. నూతన ప్రభుత్వం సచివాలయ వ్యవస్థ సిబ్బంది పనితీరుపై సమయపాలన విషయంలో పారదర్శకంగా ఉండాలని అలాగే వారికి జీత భత్యాలు చెల్లించాలని ఆదేశాలు ఉన్నప్పటికీ ఈ ఉద్యోగి సాయంకాలం విధులు ముగింపు సమయంలో బయోమెట్రిక్ వేయకపోవడం వంటివి లేకపోవడంతో ఈ ఉద్యోగికి ఏ ప్రాతిపదికన జీతభత్యాలు చెల్లింపు చేస్తారని పలువురు సిబ్బంది ప్రశ్నిస్తున్నారు. సచివాలయ నూతన ప్రభుత్వం విది విధానాలు ఆదేశానుసారం ఉదయం విధులు హజరు సమయం, సాయంత్రం విధులు ముగింపు సమయం బయోమెట్రిక్ (హాజర్ ) బట్టి ఉద్యోగి విధులకు హాజరు అయినట్లు పరిగణనలోకి తీసుకోవాలి. కానీ ఇక్కడ ఉద్యోగికి మాత్రం పూర్తిస్థాయిలో అన్నీ అనుకూలమే.

**సచివాలయం వ్యవస్థ విధి విధానాలు....** వాస్తవంగా గ్రామ సచివాలయ వ్యవస్థ విధుల చట్టిక ప్రకారం ఉదయం 7 గంటల నుండి 10 గంటల లోపు ఫీల్డ్ పనులు పూర్తి చేసుకొని 10:30 నిమిషాల తర్వాత కార్యాలయం చేరుకుని లబ్ధిదారులకు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని అనంతరం పెన్షన్, రేషన్ కార్డులు, వీధిలైట్ల సమస్యలు పారిశుధ్య సమస్యలు, వంటిపై సంబంధిత శాఖ అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఆన్లైన్ ద్వారా విధులు నిర్వహించాల్సి ఉంది. అయితే ఇక్కడ ఈ అధికారి మాత్రం విధులకు డుమ్మా కొడుతూ ఉదయం సకాలంలో రాకుండా, వచ్చిన అనంతరం ముగింపు బయోమెట్రిక్ లేకుండా చేయడం ద్వారా లబ్ధిదారుల సమస్యలను గాలికి వదిలేస్తున్నరన్న ఆరోపణలు పుష్కలంగా వినిపిస్తున్నాయి.

**తుతూ మంత్రంగా షోకాస్ నోటీసులు...?** ప్రభుత్వ ఉద్యోగ వ్యవస్థలో ఎవరు కూడా చేయనటువంటి వేకువ జామున (బయోమెట్రిక్) హాజరు విధానం తెలిసినప్పటికీ ఉన్నతాధికారులు తూతూ మంత్రంగా షోకాస్ నోటీసులు ఇవ్వడం ఏంటని పలువురు ప్రశ్నిస్తున్నారు. మరో విషయం ఏంటంటే వాస్తవంగా సచివాలయ వ్యవస్థలో అధికారులు పనితీరుపై మంచి చెడు అంశాలు సమాచారం ఉన్నతాధికారులు సచివాలయం వ్యవస్థ అంతర్జాల గ్రూపులో పొందుపరుస్తుంటారు. అయితే ఈ అధికారికిచ్చిన షో కాస్ నోటీసులను మాత్రం అంతర్జాలంలో పొందుపరచుక పోవడంలో అంతర్య మేంటని సిబ్బంది చెవులు కోరుకుంటున్నారు. ఉన్నతాధికారులు తీరు అందరికీ ఒక న్యాయం ఈ ఉద్యోగి ఒక న్యాయం ఏంటని ప్రశ్నిస్తున్నారు.

ఏదేమైనప్పటికీ బాధ్యతగల ఉద్యోగం ఉన్నప్పటికీ తన విధులు సక్రమంగా నిర్వర్తించకుండా సకాలంలో ప్రభుత్వ పథకాల ప్రజలకు అందజేయకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్న వెల్ఫేర్ ఉద్యోగి వైఖరి పై ఉన్నత అధికారులు ఇకనైనా సకాలంలో, చలించి, స్పందించి పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని లబ్ధిదారులు కోరుకుంటున్నారు. ఇదే ఉద్యోగి తరహాలో మండల వ్యాప్తంగా మరి కొన్ని సచివాలయాలలో మరి కొందరి సచివాలయ సిబ్బంది వ్యవహరిస్తున్న వారి తీరు కూడా త్వరలో మరో కథనం ద్వారా "సూర్య పత్రిక" నేతృత్వంలో వెలుగులోకి రానున్నాయి.

### ఎంపీడీఓ వివరణ...

ఈ ఉద్యోగి విధుల వ్యవహారంపై రేణి గుంట ఎంపీడీఓ విష్ణు చిరంజీవిని వివరణ కోరగా పలువురు పిర్యాదు మేరకు షోకాస్ నోటీసులు ఇచ్చామన్నారు. ఇందుకు సంబంధించి వివరణ కోరామని, నేటికే వివరణ అందించలేదు. ఈ విష యంపై ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లి శాఖ పరమైన చర్యలు తప్పని సరిగా తీసుకుంటామని తెలిపారు.

జనం కోసమే
సూర్య

మీ అభిప్రాయాలే మా కథనాలు
నేటి దినపత్రిక సూర్యకు పాఠకులే మార్గ దర్శకులు, ప్రచురితమయ్యే ప్రతి కథనం, రోజువారి వార్తలపై మీ అభిప్రాయాలను మా దృష్టికి తీసుకువస్తే మరింత శ్రద్ధగా మీ అందరి ఆదరణ పొందేలా కృషి చేస్తామని ముకుళిత హస్తాలతో వేడుకుంటున్నాం.
మరింత సమాచారం అందించాల్సిన వారు ఎప్పుడైనా మీ అభిప్రాయాలను క్లుప్త ంగా తెలియచేయాలని, మీకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలియచేస్తున్నాం.

| కె.సురేష్‌బాబు (బ్రాంచ్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 9346318232 | ఎన్.లక్ష్మినారాయణ (రీజనల్ మేనేజర్) ఫోన్ నెంబర్ : 6301107116 |
|---|---|




## అందరికీ అందుబాటులో నాయుడు మొబైల్స్

**- బిగ్‌బాస్ యాంకర్ సిరి హనుమాన్**

**తిరుపతి మేజర్‌న్యూస్:** తిరుపతి పట్టణంలో అత్యధిక మొబైల్స్ రంగంలో పేరుగాంచిన నాయుడు మొబైల్స్ షాప్ లో ఎక్స్ 200 సీరియస్ మొబైల్ ను బిగ్ బాస్ యాంకర్ సిరి హనుమాన్ చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మొబైల్ రంగంలో తిరుపతి జిల్లా పరిధిలో ఎప్పటికప్పుడు అత్యాధునిక మొబైల్స్ ను వినియోగదారులకు అందుబాటులో ఉంచుతూ కస్టమర్లకు ఉత్తమ సేవలందిస్తున్నాయి. కస్టమర్లే దేవుళ్ళుగా భావించి మొబైల్ సర్వీస్ రంగంలో తనదైన స్టైల్ లో రాణిస్తుందని వివరించారు. అన్ని కంపెనీ మొబైల్స్ 365 రోజులు వివిధ బహుమతులతో రాయితీతో కష్టములకు అందిస్తున్న ఏకైక నాయుడు మొబైల్స్ అన్నారు. సరికొత్త మొబైల్స్ తో సామాన్య ప్రజల నుంచి ఉన్నత స్థాయి వరకు కొనుగోలు చేసే విధంగా ఇక్కడ మొబైల్స్ అందుబాటులో ఉంటుందని వివరించారు. సిటీ మేనేజర్ నరేష్ జీటి జనరల్ మేనేజర్ సురేష్, ఏ ఎస్ ఎం విశ్వ టిఎల్ గీతం, నాయుడు మొబైల్స్ అధినేత ఏ. వి నాయుడు, సిబ్బంది ముని దీప్తి లోకేష్ సుబ్బు దాము తదితరులు పాల్గొన్నారు.

## అమ్మోరమ్మ అనారోగ్యంతో మృతి



**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** స్థానిక పంచాయతీ కార్యాలయం సమీపంలో ఉన్న అమ్మోరమ్మ రావూరి సరోజమ్మ 82 అనారోగ్యంతో బుధవారం అర్ధరాత్రి మృతి చెందింది. ఈమెకు ఇద్దరు కుమారులు ఒక కుమార్తె, ఈమె మృతి పట్ల నగరం ప్రజలు సంతాప వ్యక్తం చేశారు.

## అమిత్ షాను వెంటనే పదవి నుండి తొలగించాలి

**చౌడేపల్లి మేజర్ న్యూస్:** కేంద్రమంత్రి అమిత్ షా నిన్న పార్లమెంట్ లో డాక్టర్ బి ఆర్ అంబేద్కర్‌పై అనుచిత వాక్యలు చేసి అవమాని పరిచాడు. ఆయన రాసిన రాజ్యాంగం వల్లే ఈరోజు అమిత్ షా ఆ పదవిలో ఉన్నాడని, అలాగే నరేంద్ర మోడీ కి నైతిక విలువలు ఉంటే వెంటనే అమిత్ షా ని భర్తరఫ్ చేయాలనీ మాలమహానాడు జిల్లా ఉపాధ్యక్షులు డిమాండ్ చేస్తున్నాను. అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోతే మాలమహానాడు ఆధ్వర్యంలో ధర్నాలు ఉదృతం చేస్తామని శివకుమార్ తెలియజేశారు.



### అమిత్ షాను భర్తరఫ్ చేయాలి



కేంద్రమంత్రి అమిత్ షా ప్రపంచమేధావి డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ పై అనుచిత వాక్యలు చేసిన సందర్భంగా చౌడేపల్ని మండల కేంద్రం లో ప్రజా సంఘాల ఆద్వర్యం లో పెద్దఎత్తున రాస్తారోకో నిర్వహించారు.సుమారు అరగంట పాటు దర్నా నిర్వహించడం జరిగింది.ఈ రస్తారోకో వలన కిలో మీటర్ పొడవునా ట్రాఫిక్ స్థంబించినది.అమిత్ షా నేడు రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉన్నాడంటే దానికి కారణం బాబాసాహేబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగమే నని వారు అన్నారు.ఇలా రాజ్యాంగ బద్ధమైన పదవిలో ఉండి ఆయన పైన అనుచిత వాక్యలు చేయడం మంచిది కాదని వారు అన్నారు.

## వెంకటేష్ మృతదేహానికి
## జనసేన నాయకుల నివాళులు

**కార్వేటి నగరం మేజర్‌న్యూస్:** పాలసముద్రం మండలం వన దుర్గాపురం పంచాయతీ, వన దుర్గాపురం ఏఏ డబ్ల్యూ. విద్యుత్ సర్క్యూట్ వలన ఆక స్మికంగా మరణించిన. వెంక టేశులు భౌతిక కాయానికి నివాళులు అర్పించి, జనసేన పార్టీ నియోజకవర్గ బాధ్యులు రాష్ట్ర మాల కార్పొరేషన్ డైరెక్టర్ పొన్న యుగంధర్ వారి కుటుంబాన్ని పరామర్శించి ఆర్థిక సహాయాన్ని అందజేశారు. వారి కుటుంబానికి పార్టీ అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షులు లతీష్ కుమార్, మండల ఉపాధ్యక్షులు రాఘవ ఆనంబట్టు, నియోజకవర్గం యువజన కార్యదర్శి కోదండన్, అన్నామలై, జనసేన నాయకులు జయచంద్రయ్య, చందు, గ్రామస్తులు ఉన్నారు.



## జిల్లా కేంద్రంలో బీసీ భవన్ పనుల పూర్తికి ఎంపీ నిధులను కేటాయించండి

**– ఢిల్లీలో ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ రావు ను కలసి కోరిన బీసీ దక్షిణాది రాష్ట్రాల ఇంచార్జ్ షణ్ముగం....**

**చిత్తూర్ మేజర్‌న్యూస్ :** చిత్తూరులో ఏర్పాటు చేస్తున్న జ్యోతిరావు పూలే బీసీ భవన్ పనుల పూర్తికి ఎంపీ నిధులను కేటాయించి బీసీ భవన్ సహకరించాలని బీసీ సంక్షేమ సంఘం దక్షిణాది రాష్ట్రాల్లో ఇంచార్జ్ షణ్ముగం గురువారం ఢిల్లీలోని తాజ్ మాన్ సింగ్ హెూటల్ నందు చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గు మళ్ళ ప్రసాద్ రావు ను కలిసి వినతి పత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా ఎంపీ ని ఘనంగా సన్మానించి న బీసీ నేత షణ్ముగం మాట్లాడుతూ జిల్లా కేంద్రమైన చిత్తూరు నందు జ్యోతిరావు పూలే బీసీ భవన్ పనులు జరుగుతున్నాయని అందుకు సంబంధించి ఆ పనులు పూర్తి ఎందుకు అవసరమైన 40 లక్ష రూపాయలను ఎంపీ నిధుల నుండి కేటాయించాలని విన్నవించారు. అలాగే చిత్తూరు నందు బిసి స్టడీ సర్కిల్ ఏర్పాటుకు ప్రభుత్వానికి సిఫార్సు చేసి సహకరించాలని దానితోపాటు బీసీ సంక్షేమ వసతి గృహాల పెండింగ్ పనులకు అవసరమైన నిధులను తమ నిధుల నుండి నిధులను కేటాయించాలని కూడా కోరడమైనది అన్నారు. వీటితోపాటు త్వరలో చిత్తూరు నందు నిర్వహించనున్న బిసి రణభేరి కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా హాజరుకావాలని విన్నవించారు. ఇందుకు సానుకూలంగా స్పందించిన ఎంపీ దగ్గుముల్లా ప్రసాదరావు చిత్తూరుకు వచ్చిన వెంటనే జిల్లా కలెక్టర్ తో చర్చించి నిధుల కేటాయిం చేందుకు చర్యలు తీసుకుంటానన్నారు. బీసీల అభ్యు న్నతికి తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందిస్తానని ఈ సందర్భంగా ఎంపీ దగ్గు మల్ల ప్రసాద్ రావు పేర్కొన్నారని బీసీ నేత షణ్ముగం తెలిపారు.



## హెూం మంత్రి అమిత్ షాను తక్షణం బర్త్ రఫ్ చేయాలి

**- కాంగ్రెస్ పార్టీ తిరుపతి నగర అధ్యక్షుడు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్**

**- అంబేద్కర్ విగ్రహం ఎదుట కళ్ళకు నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన**



**తిరుపతి రెవెన్యూ, మేజర్ న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ను పార్లమెంట్లో అనుచితంగా మాట్లాడిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షాను తక్షణం బర్తరఫ్ చేయాలని తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గౌడపేరు చిట్టిబాబు డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ పిసిసి పిలుపుమేరకు గురువారం గౌడపేరు చిట్టిబాబు ఆధ్వర్యంలో తిరుపతి ఆర్టీసీ బస్టాండ్ వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహం ముందు కళ్ళకు నల్ల గంతలు కట్టుకొని కాంగ్రెస్ పార్టీ నాయకులు నిరసన వ్యక్తం చేశారు. బిజెపి కుల- మతోన్మాదం నశించాలని, అమిత్ షా బహిరంగ క్షమాపణ చెప్పాలని, కేంద్ర ప్రభుత్వం ఆయనను అరెస్టు చేయాలంటూ నినాదాలతో హెూరెత్తించారు. ఈ సందర్భంగా గౌడపేరు చిట్టిబాబు మాట్లాడుతూ బిజెపి మతోన్మాద చర్యలు పెంచుమీరాయని మండిపడ్డారు. మనుధర్మ శాస్త్రాన్ని తమ రాజ్యాంగంగా మార్చుకొని అమలు చేయాలని బిజెపి ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. ప్రపంచ దేశాలు మేధావిగా గుర్తించిన బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయుడని యావత్ ప్రపంచ భావిస్తోందన్నారు. ఆయన ఆశయాలను, ఆలోచనలను అమలు చేస్తామని అంటూనే ఆయనకు బదులుగా దేవుడి పేరు స్మరించాలని చెప్పడం వెనుక అమిత్ షా అసలు ఉద్దేశం బట్టబయలైందన్నారు. దళితుల ఆరాధ్య దైవం అంబేద్కర్ను కించపరిచి దళితుల మనోభావాలను తీవ్రంగా గాయపరిచారని ఆయన చెప్పారు. పార్లమెంట్ లోనే అంబేద్కర్ను అవమానించి నందుకు తక్షణం ఆయనను అరెస్టు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. దీనిపై కేంద్రం స్పందించకపోతే తమ పోరాటాన్ని కొనసాగిస్తామన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను ప్రధాని మోడీ సమర్థించడం సిగ్గుచేటు అన్నారు. దీంతో దళితులపై బిజెపి చూపిస్తున్న ప్రేమ ఏ పార్టీతో అర్థమవుతుందన్నారు. పీసీసీ ఉపాధ్యక్షుడు, తిరుపతి నియోజకవర్గ ఇన్చార్జ్ రాంభూపాల్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన హక్కులు ఉండాలని అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచారని చెప్పారు. ఇది బిజెపికి ఏమాత్రం ఇష్టం లేదన్నారు. అందుకే రాజ్యాంగాన్ని సైతం మార్చుడానికి సిద్ధమయ్యారని ఆరోపించారు. అంబేద్కర్ పై పై అమిత్ షా వ్యాఖ్యల వెనుక పెద్ద కుట్ర ఉందన్న అనుమానం కలుగుతోందని అన్నారు. దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదకర పరిస్థితిలోకి నెట్టబడుతోందన్న అనుమానాలు కలుగుతున్నాయని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ నెల్లూరు జిల్లా ఇన్చార్జ్ మాంగాటి గోపాల్ రెడ్డి మాట్లాడుతూ కేంద్ర హెూంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలు భారత రాజ్యాంగ నిర్మాత, దళితుల ఆశాజ్యోతి అంబేద్కర్ పై దాడిగా భావించాల్సి వస్తుందన్నారు. పిసిసి ప్రధాన కార్యదర్శి తమటం వెంకట నరసింహులు మాట్లాడుతూ అంబేద్కర్ను అవమానించడం అంటే యావత్ భారతదేశాన్ని అవమానించడమే నని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎస్సీ విభాగం జిల్లా అధ్యక్షుడు చిత్తూరు శివశంకర్ మాట్లాడుతూ అంబేద్కర్ పేరును ఒకపక్క వాడుకుంటూ మరోపక్క ఆయన నామస్మరణ అవసరం లేదని బిజెపి నేతలు చెప్పడం దారుణమన్నారు. దేశంలోని దళితులు, మేధావులు, ప్రజాస్వామ్య వాదులను అవమానించేలా అమిత్ షా వ్యాఖ్యలు ఉన్నాయని మండిపడ్డారు. తక్షణం ఆయన తన పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం రాష్ట్ర కన్వీనర్ బోయన నరేంద్రబాబు, తిరుపతి నగర కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు గొడుగు చింతల గోపి, ప్రధాన కార్యదర్శి తలారి గోపి, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌ని అవమానించడం హేయమైన చర్య

**చంద్రగిరి, మేజర్‌న్యూస్:** ప్రపంచ మేధావి, అందరివాడైన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ని హేళన చేస్తూ, అవమానకరంగా మాట్లాడటం హేయమైన చర్యని చంద్రగిరి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ఐరాల లోకేష్ రెడ్డి అన్నారు. కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ ని తలచడం కంటే భగవంతున్ని తలిస్తే స్వర్గం కల్పిస్తాడని కాంగ్రెస్ పార్టీని ఉద్దేశించి మాట్లాడటాన్ని నిరసిస్తూ గురువారం నియోజకవర్గ కేంద్రమైన చంద్రగిరిలో ఐరాల లోకేష్ రెడ్డి ఆధ్వర్యంలో నోటికి నల్ల రిబ్బన్లు కట్టుకొని నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ బడుగు బలహీన వర్గాల వారికి దేవుడని గుర్తు చేశారు. పాలనకు దిక్సూచి లాంటి రాజ్యాంగాన్ని రచించడంలో అంబేద్కర్ కీలక పాత్ర వహించారని, అలాంటి మేధావిని అవహేళన చేయటం బాధాకరమన్నారు. అణగారిన వర్గాలు అంబేద్కర్ని దైవంతో సమానంగా పూజించటం గుర్తించలేని మత చాందస వాద నాయకులు ఈ దేశాన్ని పరిపాలించటం అవమానకరమన్నారు. ఇప్పటికీ అంబేద్కర్ చదివినన్ని డిగ్రీలు ఎవరు చదవలేదని, అలాంటి గొప్ప మహానుభావుడిని కించపరిచి మాట్లాడటమంటె బడుగు బలహీన వర్గాలను అవమానపరచడమేనన్నారు. ప్రపంచ దేశాలే అంబేద్కర్ని ఓ గొప్ప నాయకుడిగా గుర్తిస్తే మనదేశంలో ఆయన మూలాన పదవులు అనుభవిస్తున్న వారు, ఆయన్ని అవమానించటం కాంగ్రెస్ పార్టీ జీర్ణించుకోలేకపోతు న్నదన్నారు. మతాలను, వర్గాలను రెచ్చగొట్టి ఎక్కువ రోజులు పరిపాలన సాగించలేరని ఐరాల లోకేష్ రెడ్డి మండిపడ్డారు. బలహీనవర్గాల అభ్యున్నతికి అంబేద్కర్ చేసిన ఆలోచనలు ఎప్పటికీ మరువలేనివని అలాంటి గొప్ప మేధావిని దూషిస్తూ మాట్లాడటాన్ని ప్రజాస్వామ్య వాదులందరూ ఖండించాలన్నారు. ఇలాంటి వ్యాఖ్యలు చేసిన వారు అంబేద్కర్కి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ విషయం పైన కాంగ్రెస్ పార్టీ పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతుందని తెలిపారు.









# వైభవంగా శ్రీవాణి ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు

**– తెలుగు పౌరాణిక చిత్రాల గీత సౌందర్యాన్ని ప్రకాశితం చేసిన ఎస్వీ రామారావు**

**తడ(శ్రీసిటీ) మేజర్‌న్యూస్ :** శ్రీసిటీ ఆధ్యాత్మిక, సాహిత్య వేదిక 'శ్రీవాణి' ద్వితీయ వార్షికోత్సవ వేడుకలు గురువారం శ్రీసిటీలో ఘనంగా జరిగాయి. దీనిని పురస్కరించుకుని స్థానిక బిజినెస్ సెంటర్ లో నిర్వహించిన ప్రముఖ సినీ విజ్ఞాన విశారద అవార్డు గ్రహీత, ప్రముఖ సినీ చరిత్రకారుడు ఎస్వీ రామారావు గారి 'సినీ సాహిత్యంలో పౌరాణిక ప్రభావం' కార్యక్రమం సంగీత, సాహిత్య ప్రియులను విశేషంగా ఆకట్టుకుంది. అతిధులకు సాదర స్వాగతం పలికిన శ్రీసిటీ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ రవీంద్ర సన్నారెడ్డి, శ్రీవాణి ద్వారా ఏడాదిగా నిర్వహిస్తున్న వివిధ భక్తిమయ, సంగీత, సాహిత్య ప్రదర్శనలు మరియు ఈ కార్యక్రమాల ద్వారా సమాజాన్ని సుసంపన్నం చేయడంలో శ్రీవాణి కృషిని వివరించారు. ఎస్వీ రామారావును సత్కరించి, తమ ఆహ్వానాన్ని అంగీకరించినందుకు ధన్యవాదాలు తెలిపారు. తన ప్రసంగంలో తెలుగు పౌరాణిక చిత్రాల అపూర్వ వారసత్వాన్ని రామారావు విశదీకరించారు. రామాయణం, మహాభారతం వంటి ఇతిహాసాల ఆధారంగా రూపొందిన ఈ సినిమాలు అద్భుతమైన దృశ్యాలు, ఆధ్యాత్మిక కథనాలు, కవితాత్మక గీతాలతో ప్రసిద్ధి చెందాయని వివరించారు. సముద్రాల రాఘవాచార్య, సముద్రాల జూనియర్, మల్లాది రామకృష్ణశాస్త్రి, పింగళి నాగేంద్రరావు, సదాశివబ్రహ్మం, దేవులపల్లి కృష్ణశాస్త్రి, ఆరుద్ర, సి. నారాయణరెడ్డి వంటి గీత రచయితల సృజనాత్మకతను ఆయన ప్రశంసించారు. వీరి గీతాలు సినిమాల సౌందర్యాన్ని మాత్రమే కాకుండా, భారతీయ సాంస్కృతిక, ఆధ్యాత్మిక వారసత్వం పట్ల గౌరవాన్ని పెంపొందించాయన్నారు. "శ్రీ సీతారాముల కల్యాణం చూతము రారండి," "వినుడు వినుడు రామాయణ గాధ," "శివశంకరి," వంటి అద్భుత గీతాల ప్రస్తావనతో, ఆ పాటలు ఆధ్యాత్మికతను, సాహిత్య వైభవాన్ని ప్రతిబింబిస్తాయన్నారు. నదులు, కొండలు, నక్షత్రాల వంటి బహుముఖ చిత్రాల ద్వారా ధర్మం, ప్రేమ, ఆధ్యాత్మిక తాత్పర్యాలను వ్యక్తీకరించడంలో గీత రచయితల ప్రతిభను వివరించారు. ఘంటసాల, పి.సుశీల, పి.లీల వంటి గాయకుల సంగీతకళా నైపుణ్యాన్ని ప్రశంసించారు. ఘంటసాల స్వర సమీకరణ ప్రతిభను కీర్తిస్తూ, ఎం.ఎం.కీరవాణి, ఇళయరాజా వంటి ఆధునిక సంగీత మేధావుల పాటల సారాన్ని, తత్వశక్తిని కొనియాడారు. 20 పుస్తకాలు రచించి, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ రెండు నంది పురస్కారాలను గెలుచుకున్న ఎస్.వి.రామారావు గారు, ఇప్పటివరకు 150కి పైగా తెలుగు పౌరాణిక చిత్రాలు 1,400కి పైగా పాటలతో రూపొందించబడ్డాయని తెలిపారు. ఈ చిత్రాలు కేవలం సినిమాలుగా కాకుండా, సాంస్కృతిక నిధిగా భావించబడుతూ, తరతరాలుగా ఆధ్యాత్మిక మూలాలను ప్రేరేపిస్తున్నాయని ఆయన వివరించారు. కార్యక్రమంలో మాజీ శ్వేతా డైరెక్టర్ భూమన్, మాజీ వైస్ ఛాన్సలర్ కుసుమ కుమారి గౌరవ అతిథులుగా హాజరు కాగా, శ్రీసిటీ పరిసరాలు, సూళ్లూరుపేట, తిరుపతి, చెన్నై నుంచి పలువురు సాహితీ ప్రియులు పాల్గొన్నారు. శ్రీసిటీ పిఆర్వో పల్లేటి బాలాజీ కార్యక్రమ పర్యవేక్షకులుగా వ్యవహరించారు.

# చల్లా బాబు జన్మదిన వేడుకలకు తరలి వెళ్లిన పుంగనూరు టిడిపి నాయకులు

**పుంగనూరు, మేజర్‌న్యూస్:** పుంగనూరు టిడిపి ఇంచార్జ్ చల్లారామచంద్ర రెడ్డి జన్మదిన వేడుకలకు పుంగనూరు టిడిపి నాయకులు గురువారం మండల అధ్యక్షుడు మాధవ రెడ్డి ఆధ్వర్యంలో సుమారుగా 50 సుమోలు పది బస్సుల్లో మండల నలుమూలల నుండి నాయకులు కార్యకర్తలుతరలి వెళ్లి చల్లా బాబు నివాసం వద్ద ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు మధు రెడ్డి మాట్లాడుతూ ఆ కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి కృపాకటాక్షాలతో ఆయురారోగ్య ఐశ్వర్యాలతో వందకు పైగా జన్మదిన వేడుకలు జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలోమండల కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# అప్పుగా పెరుగు ప్యాకెట్ ఇవ్వలేదని మహిళపై కత్తితో దాడి

**పెనుమూరు మేజర్ న్యూస్:** అప్పుగా పెరుగు ప్యాకెట్ ఇవ్వలేదని మహిళపై కత్తితో దాడి చేసిన ఘటన పెనుమూరు మండలంలో గురు వారం చోటు చేసుకుంది. స్థానికుల కథల మేరకు వివరంగా ఉన్నాయి. పెనుమూరు మండలం రామకృష్ణాపురం పంచాయతీ పరిధిలోని కార్తికేయ పురం గ్రామానికి చెందిన జానకి రామ్ రెడ్డి భార్య శైలజ(40) పై ఉగ్రంపల్లి గ్రామానికి చెందిన ఐ కృష్ణా రెడ్డి కుమారుడు ఐ వేమారెడ్డి శైలజ చిల్లర అంగడి వద్ద వచ్చి అప్పుగా పెరుగు ప్యాకెట్ ఇవ్వాలని బెదిరించాడు. అప్పు ఇవ్వడం కుదరదని డబ్బులు ఇస్తే గాని పెరుగు ప్యాకెట్ ఇవ్వమని తిరిగి సమాధానం ఇవ్వడంతో కోపద్రి అయిన వేమారెడ్డి ఆమెపై దుర్భసలాడుతూ ఆమెపై దౌర్జన్యానికి పాల్పడుతూ ఆమెపై పిడుగులు గుద్దాడు జరిగిందని, ఈ క్రమంలో దుకాణంలో ఉన్న కత్తిని తీసుకుని ఆమెపై దాడికి పాల్పడ్డాడు. ఈ దాడిలో శైలజ మెడ చేతులపై కత్తి కాట్లు పడ్డాయి. ఇరువురు మధ్య జరుగుతున్న గొడవను గమనించిన స్థానికులు శైలజను పెనుమూరు ప్రభుత్వ తరలించారు. గొడవకు పాల్పడిన వేమారెడ్డి పెనుమూరు పోలీసులకు అప్పగించారు. ఈ మేరకు పెనుమూరు పోలీసులు విచారణ చేపడుతున్నట్టు తెలిపారు.



# గంగ జాతర సహకరించిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపిన ఆలయ కమిటీ

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** బుధవారం నిర్వహించిన గంగ జాతరలో ఇటువంటి అవాంఛనీయులు సంఘటన జరుపుకుంటా విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేసిన బంగారమ్మ ఆలయ కమిటీ అధ్యక్షులు ప్రసాద్ తెలిపారు. రాజకీయాలకు అతీతంగా బేధాభిప్రాయాలు లేకుండా అందరు కలిసికట్టుగా ఈ సంవత్సరం మన కార్వేటినగరంలో గంగమ్మ జాతర మహా అద్భుతంగా జరిపించినందుకు (బంగారమ్మ తల్లి అనుగ్రహంతో) పేరు పేరునా కృతజ్ఞతలు తెలియజేస్తూ, ఆర్థికంగాను, శారీరకంగాను, ముందుండి నడిపించిన అందరికీ ధన్యవాదములు. సహాయ సహకారం అందించిన కార్వేటినగరం సర్పంచ్‌కి, మరియు పంచాయతి శాఖ కార్మికులకు, కార్వేటినగరం మండల ప్రజా పరిషత్ శాఖ మరియు యం.పి.పికి, అర్.కె.ఎస్.అర్. ఓల్డ్ స్టూడెంట్స్ సభ్యులకు, పెద్దలకు మరియు ముఖ్యంగా కార్వేటినగరం యూత్ (రాజేష్ మిత్ర బృందానికి), ప్రత్యక్షంగా,పరోక్షంగా బంగారమ్మ ఆలయ కమిటికి సహకరించిన అందరికి ప్రత్యేక ధన్యవాదములు.



## అమిత్‌షాని వెంటనే భర్త రఫ్ చేయాలి...

# దళిత ప్రజా సంఘాలు డిమాండ్

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** ఎస్వీ యూనివర్సిటీ ఎదురుగా ఉన్న బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాల సమర్పించి, నిన్నటికి రాజ్యసభలో కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా అంబేద్కర్ గారిని స్మరించుకోవడం సంబంధించి వ్యంగంగా మాట్లాడి ఈ దేశ ప్రజలను అవమానపరిచిన విషయం పైన పెద్ద ఎత్తున ప్రజా సంఘాలు, యువజన సంఘాలు,విద్యార్థి సంఘాలు పెద్ద ఎత్తున అమిత్ షాకు నడుచుకున్న వ్యవహారం మీద నిరసన తెలియజేశారు, ఈ దేశ పార్లమెంటరీ ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేసి రాజ్యాంగం పైన ప్రమాణం చేసిన అమీషా ఈరోజు రాజ్యాంగ పితామహులను అవమానపరచడం ఆక్షేపనీయం అత్యంత బాధాకరం, ఈ విషయాన్ని నిరసన కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతూ భిన్నత్వంలో ఏకత్వం చేసి భారత రాజ్యాంగం ద్వారా ఈ దేశంలో ప్రతి పౌరుడు మొదటగా భారతీయుడు అని గర్వించే విధంగా సమాజంలో ఐక్యమత్యంతో ముందుకు పోతున్నటువంటి వ్యవహారాన్ని, తన త్యాగాల ద్వారా అకుంఠిత పట్టుదలతో ఈ దేశ ప్రజలకు స్వేచ్ఛ సమానత్వాన్ని కల్పించిన పరమ పూజ బోధిషత్వ బాబాసాహెబ్ అంబేద్కర్ ని ఎన్నిసార్లు జపించిన ఈ దేశం పునీతమవుతుందని కొనియాడారు. వెంటనే నరేంద్ర మోడీ తన మంత్రివర్గం నుండి అమీషాను డిస్మిస్ చేయాలని డిమాండ్ చేయడమైనది. ఈ దేశ ప్రజలకు అమీషా క్షమాపణ చెప్పాలని ప్రజాస్వామ్యవాదులు ముక్తకంఠంతో కోరుచున్నారు. ఈ సమావేశానికి బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి ప్రభాకర్ అఖిలభారత అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర అధ్యక్షులు చింతమాకుల పుణ్యమూర్తి, వైయస్సార్ విద్యార్థి విభాగం ఎస్ వి యూనివర్సిటీ అధ్యక్షులు మన్నం ప్రేమ్ కుమార్,జాతీయ న్యాయ విద్యార్థుల సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు సుందరరాజు, ఏపీ విద్యార్థి హక్కుల సంఘం సెక్రెటరీ ముని, చింతమాకుల రెడ్డప్ప,జన సంఘ నాయకులు, విద్యార్థి సంఘ నాయకులు, మరియు ఉద్యోగ సంఘ నాయకులు పెద్ద ఎత్తున పాల్గొని నిరసనలను తెలియజేశారు.

# కేంద్రమంత్రి అమిత్ షాను మంత్రి పదవి నుండి తొలగించండి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** అంబేద్కర్ ను రాజ్యసభలో అవమానించిన కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాను కేంద్ర మంత్రి పదవి నుంచి తొలగించాలని శ్రీకాళహస్తి అంబేద్కర్ విగ్రహం వద్ద దళిత సంఘాల నాయకులు నిరసన కార్యక్రమం తెలియజేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు మాట్లాడుతూ అంబేద్కర్ నీ అవమానిస్తే దేశం సహించదని రాజ్యసభలో అమిత్ షా చేసిన వ్యాఖ్యలను వెనక్కి తీసుకోవాలని. భారత ప్రజలకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అమిత్ షా చేసిన వాక్యాలను ప్రధానమంత్రి మోడీ సమర్థించడం ఎంతవరకు సమంజసం అన్నారు. భారత రాజ్యాంగానికి తూట్లు పడవాలని చూస్తే ఈ దేశంలో ఉన్న ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలు బిజెపి పార్టీని బొందలో పెడతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో దళిత సంఘాల నాయకులు జనమాల గురవయ్య. గంధం మనీ. అంగేరి పుల్లయ్య. రాపూర్ సుబ్రహ్మణ్యం. చందమామల కోటయ్య. కుమార్ ప్రజానాట్యమండలి జిల్లా నాయకురాలు చారుశీల. రోడ్డ గోపి. మైనారిటీ సంఘం నాయకులు. షరీఫ్. లాలు. బషీర్ తదితరులు పాల్గొన్నారు.




# సాయిబాబా ఆలయంలో ప్రత్యేక పూజలు

**కార్వేటినగరం మేజర్‌న్యూస్:** స్థానిక బాలాజీ కాలనీ వద్ద వెలిసిన సాయిబాబా ఆలయంలో గురువారం ఉదయం ప్రత్యేక పూజలు, అభిషేకం, హోమం, సాయివ్రతం, కుంకుమార్చనలు,అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఆలయం దర్శించిన భక్తులకు ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు లతా బాలాజీ, ప్రధాన కార్యదర్శి చంద్రారెడ్డి, ఉపాధ్యక్షులు రాంశెట్టి రాజశేఖర్, ఉప కోశాధికారి చిరంజీవి రెడ్డి, కమిటీ సభ్యులు భక్తులు మహిళలు పాల్గొన్నారు.

## అమిత్ షా రాజీనామా చేయాలి

**శ్రీకాళహస్తి, మేజర్‌న్యూస్:** కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షాకు వ్యతిరేకంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త తలపా దామోదరం రెడ్డి ఆధ్వర్యంలో శ్రీకాళహస్తి అంబేద్కర్ విగ్రహం వద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. వారు మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురించి పెద్దల సభ రాజ్యసభలో



నిన్నటి దినం భారతదేశ హెూం శాఖ మంత్రి అయినటువంటి అమిత్ షా చేసినటువంటి వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు అంబేద్కర్ విగ్రహంవద్ద నిరసన కార్యక్రమం చేపట్టడం జరిగింది. భారతదేశంలో ప్రజలందరూ ఒకే తాటిపై స్వతంత్ర ఫలాలను అనుభవిస్తున్నారంటే దానికి మూల పురుషుడు ఆధ్యుడు అయినటువంటి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అమిత్‌షా అవమానీయ భాషలో మాట్లాడడం యావత్ భారతదేశాన్ని కలచివేసింది ఆయన చేసిన వ్యాఖ్యలను వెనువెంటనే వెనక్కు తీసుకుని అంబేద్కర్ కి క్షమాపణలు తెలియజేయాలని కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం ఈ కార్యక్రమంలో శ్రీకాళహస్తి పట్టణ నాయకులు కరీముల్లా. ఆంటోనీ. ముని రాజా. ఖాదర్బాషా. కలీం. నజీబుల్లా. కరిముల్లా. మస్తాన్. చందు. బద్రి. రేణిగుంట మండల నాయకులు రాహుల్, చిరంజీవి పాల్గొన్నారు.

## సంచార వాహనాలు పరిశీలన

**గూడూరు, మేజర్‌న్యూస్:** నియోజకవర్గం పరిధిలోని సంచార పశువైద్య వామనాల పనితీరును పశు సంవర్ధక శాఖ రాష్ట్ర అదనపు సంచాలకులు డాక్టర్ వై సింహాచలం పరిశీలించారు. గురవారం సాయంత్రవ గూడూరు ప్రాంతీయ వైద్యశాలకు వచ్చిన ఆయన వాహనాల పని తీరుపై పరిశీలన చేశారు. శాసనసభ సమావేశాల సందర్భంగా పలువురు శాసన సభ్యులు సంచార పశు వైద్య వాహనాల పనితీరుపై ఫిర్యాదు చేసినట్లు తెల్సింది. దీంతో అడిషనల్ డైరెక్టర్ సంచార పశువైద్యశాల, రికార్డులు పనితీరు పరిశీలించారు. వాహనాలు ఎన్ని రోజులు తిరుగుతున్నాయిదీంతోపాటు సంచార వాహనాల్లో మందులు తగినంత సరఫరా చేయటం లేదని ,లాబ్ టెస్టులు చేయటం లేదని గుర్తించి, వాహన మరమ్మతులు సకాలంలో చేయటం లేదని, పనితీరు మెరుగు పడాల్సి ఉందని గుర్తించారు. దీనిపై ప్రభుత్వానికి నివేదికను రూపొందించి సమర్పిస్తానని తెలిపారు. ఆయన వెంట గూడూరు ప్రాంతీయ వైద్యశాల ఎడి డాక్టర్ సురేష్ సిబ్బంది ఉన్నారు.

## సహకార సంఘాల పర్సన్ ఇన్‌చార్జ్‌ల పొడిగింపు

### సభ్యుల ఎంపికలు వాయిదా

**గూడూరు, మేజర్‌న్యూస్:** ప్రాథమిక వ్యవసాయ పరిపతి సంఘాలకు ముగ్గురు సభ్యుల ఎంపిక వాయిదా పడనున్నాయి. ప్రభుత్వం తాజాగా పర్సన్ ఇన్‌చార్జ్‌ల పదవీ కాలాన్ని పొడిగిస్తూ నిర్ణయం తీసుకుంది. గురువారం ప్రభుత్వం జిఓ ఆర్‌టి నంబర్ 790 ప్రకారం ఈనెల 21 నుంచి తదుపతి ఉత్తర్వులు ఇచ్చే వరకు వారినే కొనసాగిస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఇప్పటికే సహకారం సంఘాలకు పర్సన్ ఇన్‌చార్జ్‌లుగా ఉన్నవారు తదుపరి ఉత్తర్వులు వచ్చే వరకు కొనసాగనున్నారు. ప్రభుత్వం ఇప్పటికే సహకార సంఘాలకు ముగ్గురు సభ్యులతో కమిటీలు వేసేందుకు నిర్ణయం తీసుకోగా అధికార పార్టీ నాయకులు దిశగా ఎంపికలు చేసుకుంటున్నారు. తాజాగా ప్రభుత్వ ఇచ్చిన ఉత్వర్వులతో మరి కొద్ది రోజులు వాయిదా పడే అవకాశం ఉన్నట్లు అధికార వర్గాలు పేర్కొంటున్నాయి.

## రిటైర్డ్ రైల్వే పెన్షనర్ల సమస్యలు పరిష్కరించండి

**రేణిగుంట, మేజర్‌న్యూస్:** రేణిగుంట రైల్వే పెన్షనర్స్ అసోషియేషన్ కార్యాలయంలో




నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఆలిండియా రిటైర్డ్ రైల్వే మెన్స్ ఫెడరేషన్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సాగరం శ్రీధర్. పెన్షన్ అసోసియేషన్ చైర్మన్ ఎస్ ఆసన్ సాహెబ్ సెక్రటరీ జయంత్ కుమారు అధ్యక్షతన పెన్షనర్లను చేపట్టిన కార్యక్రమంలో శ్రీధర్ మాట్లాడుతూ నోషనల్ ఇంక్రిమెంట్స్ ఇవ్వాలని, కమ్యూటేషన్‌ను పది సంవత్సరాల ఎనిమిది నెలలకు ఆపు చేసి ఎక్కువగా వసూలు చేసిన డబ్బును వాపస్ ఇవ్వాలని, రైల్వే పెన్షనర్లకు ఎవరికైతే ఒక పాస్ మాత్రమే ఇస్తున్నారో వాళ్లకు రెండు పాసులు ఇవ్వాలని, రైల్వే పెన్షనర్లు అందరికీ డిజిటల్ పాస్ కాకుండా మామూలు పాసు ఇవ్వాలని, పెన్షనర్లను ఇన్కమ్ టాక్స్ పరిధి నుంచి విముక్తి కల్పించాలని, రివైజ్డ్ పెన్షన్ పేఆర్డర్లను ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో రేణిగుంట బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ పి రఘునాథ్ రెడ్డి, సహాయ కార్యదర్శులు బి రాజేంద్రన్, పి వెంకటేశ్వర్లు , వైస్ చైర్మన్ ఆర్ ఎస్ జ్ఞాన శేఖర్, ఎన్ వెంకటరమణ, అబ్దుల్ సలీం పాల్గొన్నారు.

## టైలర్ కుటుంబానికి ఆర్థిక సాయం

**రొంపిచెర్ల, మేజర్‌న్యూస్:** టైలర్ కుటుంబానికి దివ్యాంగుల సంఘం ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఇర్షాద్ ఆర్థిక సహాయం అందజేశారు. తిరుపతికి చెందిన టైలర్ షేక్ నానా సాహెబ్ అనారోగ్యంతో ఇబ్బంది పడుతున్నారని తెలియజేశారు. మనవరాలు వివాహం చేయడానికి ఆర్థిక సహాయం అందజేసి ఆదుకోవాలని రొంపిచెర్లలోని టైలర్లను కోరారు. దీంతో స్పందించిన దివ్యాంగుల సంఘం అధ్యక్షుడు ఆయనకు రూ.5300లను అందజేశారు. మండలంలోని టైలర్లు కూడా తమకు తోచిన సహాయం అందజేయాలని కోరారు. దీంతో ఆర్థిక సాయం అందజేసిన దివ్యాంగుల సంఘంను పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి మహ్మదలీ, మబ్బాష, అజుంతుల్లా, సైదుల్లా తదితరులు పాల్గొన్నారు.



# ఏపీలో ఉన్నత విద్యకు పెద్దపీట వేస్తున్న కేంద్ర ప్రభుత్వం

**అధ్యాపకుల్లో నైపుణ్యం, చైతన్యాన్ని పెంచుతున్న మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాంలు**

**అధునాతన బోధన పద్ధతుల ద్వారా పౌరుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటు**

**చిత్తూరు పార్లమెంటు సభ్యులు దగ్గుమళ్ళ ప్రసాద రావు వెల్లడి**

**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** ఆంధ్రప్రదేశ్లో విద్యా ప్రమాణాలను మరింత మెరుగు ప్రచాలన్న ఉన్నత లక్ష్యంతో.., కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలో ఉన్నత విద్యకు పెద్దపీట వేసే దిశగా ముందుకు సాగుతోందని టిడిపి పార్లమెంటు డిప్యూటీ ఫ్లోర్ లీడర్, జాతీయ ఎస్సీ, ఎస్టీ వెల్ఫేర్ పార్లమెంటరీ కమిటీసభ్యులు, చిత్తూరు పార్లమెంటు సభ్యులు, దగ్గుమళ్ళ ప్రసాదరావు తెలిపారు. మాలవీయమిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాం ద్వారా అధ్యాపకుల్లో నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు, వారిని మరింత చైతన్యం పరచి, అధునాతన బోధనా ప్రమాణాలతో పౌరుల సర్వతో ముఖాభివృద్ధికి తోడ్పాటునందిస్తోందన్నారాయన. ఢిల్లీ పార్లమెంటు సమావేశాలకు హాజరైన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ ఆంధ్రప్రదేశ్‌కు సంబంధించి, హక్కులు, ప్రయోజనాలను సాధించడంలో భాగంగా, ఇప్పటికే పలు శాఖలకు సంబంధించిన వివరాలను కోరుతూ కేంద్ర ప్రభుత్వానికి లేఖలు రాసి, సంబంధిత శాఖల నుంచి సమాధాలను రాబట్టడంలో సఫలీకృతులయ్యారు. ఇందులో భాగంగా ఆంధ్రప్రదేశ్లో నిర్వహింపబడుతున్న మాలవీయ మిషన్ టీచర్ ట్రైనింగ్ ప్రోగ్రాంకి నిధులెంత కేటాయించారు. మాలవీయ మిషన్ ఉపాధ్యాయ శిక్షణా కేంద్రాలెన్ని ముఖ్యంగా రాష్ట్రంలో ఏంఎంపీటిపీ కింద శిక్షణ పొందుతున్న ఫ్యాకల్టీల సంఖ్య ఎంత నైపుణ్యం, పరిజ్ఞానాన్ని అంచనా వేయడానికి ప్రభుత్వం ఏదైనా చర్యలు తీసుకుందా..? అన్న అంశాలకు సంబంధించిన వివరాలను కోరుతూ జాతీయ ఉన్నత విద్యాశాఖకు లేఖ రాశారు చిత్తూరు ఎంపీకు దగ్గుమళ్ళ ప్రసాదరావు. ఇందుకు భారత ప్రభుత్వం తక్షణం స్పందించింది. చిత్తూరు పార్లమెంటు సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ కేంద్ర ఉన్నత విద్యా శాఖ మంత్రి డాక్టర్ సుకాంత్ ముజుందార్ తనకు లేఖ రాశారని ఎంపీ దగ్గుమళ్ళ ప్రసాదరావు గురువారం ఢిల్లీలో మీడియాకు వివరించారు. దేశ



వ్యాప్తంగా 136 ఎంఎంటిటిసీలు ఉన్నాయని, వీటన్నింటిలో శిక్షణ కార్యక్రమాలు కొనసాగుతుండగా, నాలుగు సెంటర్లలో యూజీసీ పోర్టల్ దరఖాస్తులకు సంబంధించి సేవలందిస్తూ, కళారంగాల నామినేషన్లను ఆహ్వానిస్తోందని జాతీయ విద్యా మంత్రిత్వ శాఖ తన లేఖలో పేర్కొందన్నారు. దేశవ్యాప్తంగా ఉన్న ఉన్నత విద్యాసంస్థల్లో అకడమిక్ లీడర్షిప్ ప్రోగ్రాం, కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాంలను విజయవంతంగా నిర్వహిస్తోందని కేంద్ర విద్యాశాఖ తెలిపిందన్నారు. వీటి ద్వారా ఇప్పటివరకు విశ్వవిద్యాలయాల్లో పనిచేసే వైస్ ఛాన్సలర్లు, డైరెక్టర్లు, ఉన్నత విద్యా సంస్థలకు చెందిన 57 మంది వరకు శిక్షణ పొందారని జాతీయ విద్యా శాఖ మంత్రి డాక్టర్ సుకాంత ముజుందార్ సమాధానమిచ్చినట్లు చెప్పారు. ఆంధ్రప్రదేశ్లో మూడు ఉన్నత విద్యాసంస్థల్లో కెపాసిటీ బిల్డింగ్ ప్రోగ్రాం ఆన్లైన్ లో ఉందని తెలియజేసిన చిత్తూరు ఎంపీ దగ్గుమళ్ళ.27 ఉన్నత విద్యాసంస్థల్లో 432 మంది అధ్యాపకులు శిక్షణ పొందుతున్నట్లు పేర్కొన్నారు. అలాగే 33 హైయర్ ఎడ్యుకేషనల్ సంస్థల్లో 370 మంది అధ్యాపకులు శిక్షణ పొందినట్లు కేంద్ర విద్యా శాఖ తన లేఖలు తెలియజేసిందని ఎంపీ తెలిపారు.

## డీఎస్సీ విద్యార్థులతో భువనేశ్వరి ముఖాముఖి

**కుప్పం, మేజర్‌న్యూస్:** కుప్పం పర్యటనలో భాగంగా డీఎస్సీ విద్యార్థులతో నిర్వహించిన ముఖాముఖిలో నారా భువనేశ్వరి పాల్గొన్నారు. భువనేశ్వరి మాట్లాడుతూ 2009లో మన ట్రస్ట్ తరపున డీఎస్సీ కోచింగ్ తీసుకున్న 36 మందికి టీచర్ పోస్టులు వచ్చాయి. 2017 లో ఎన్టీఆర్ ట్రస్ట్ తరపున ఆర్మీ కోచింగ్‌లో 36 మంది సెలెక్ట్ అయ్యారు. 2012లో డీఎస్సీ కోచింగ్‌లో 16మంది, 2017 డీఎస్సీలో 27 మంది ఎంపికయ్యారు. 2018లో ట్రస్ట్ తరుపున శిక్షణ తీసుకున్న వారిలో 12 మంది కానిస్టేబుల్ గా ఎంపికయ్యారన్నారు. పదేళ్లుగా ఎంసెట్ లో మన ట్రస్ట్ ద్వారా శిక్షణ తీసుకుని మెరుగైన ఫలితాలు సాధించారని చెప్పారు. ఈ ఉచిత డీఎస్సీ కోచింగ్‌ని ప్రతి విద్యార్థి ఉపయోగించుకొని ఉపాధ్యాయులుగా సేవలు అందించాలని కోరారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థులు మాట్లాడుతూ కోచింగ్ ద్వారా నిరుపేదలందరికీ మేలు జరుగుతోందని చెప్పారు. వీరిలో ఒక విద్యార్థి తనకు ఉద్యోగం వచ్చిన తర్వాత తిరిగి ట్రస్ట్ కే సేవలు అందిస్తానని చెప్పారు. మరో విద్యార్థి సీఎం చంద్రబాబు నాయుడు తనకు రోల్



మోడల్ అన్నారు. అనంతరం డీఎస్సీ విద్యార్థులకు భువనేశ్వరి పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ,ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎన్టీఆర్ ట్రస్ట్ సీఈవో రాజేంద్ర కుమార్, ఏపీఎస్ఆర్టీసీ వైస్ చైర్మన్ మునిరత్నం సహా పలువురు నేతలు పాల్గొన్నారు.




## అదానీ ఫౌండేషన్‌చే రైతులకు ఇన్‌పుట్ పరికరాలు

**గూడూరు, మేజర్‌న్యూస్:** అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్‌లో భాగంగా అదానీ ఫౌండేషన్ రైతులకు ఇన్‌పుట్ పరికరాలు అందించేందుకు కృషి చేస్తుందని అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ కన్సల్టెంట్ డాక్టర్ ఆర్ సెల్వరాజ్ పేర్కొన్నారు. గురువారం ముత్తుకూరు, చిల్లకూరు మండలాల్లోని దాదాపు 300మంది రైతులకు అదానీ ఫౌండేషన్ వ్యవసాయ ఇన్‌పుట్‌లను అందించారు. కెఎఫ్‌పిసిఎల్ (కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్)గా ఏర్పాటు చేసి ఈ ప్రాంతంలోని రైతులకు అన్ని సౌకర్యాఉల కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. అదానీ ఫౌండేషన్ వ్యవసాయ ఇన్‌పుట్‌లను అందించడం ద్వారా వివిధ ప్రభుత్వాల ద్వారా ప్రయోజనం పొందడం ద్వారా కెఎఫ్‌పిసిఎల్ సభ్యులందరికీ సహకారం అందిస్తుందన్నారు. బల్లవోలు గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో 100మంది రైతులకు అదానీ ఫౌండేషన్ ద్వారా జిప్సం, టార్పాలిన్‌లను పంపిణీ చేశారు. అదానీ ఫౌండేషన్ అగ్రికల్చర్ కన్సల్టెంట్ డాక్టర్ ఆర్ సెల్వరాజ్ రైతులకు సహజ వ్యవసాయ ఇన్‌పుట్‌ల తయారీపై శిక్షణ ఇచ్చారు. ఈ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న మైక్రో ఇరిగేష పిడి సతీష్ మాట్లాడుతూ రైతులు తమ ఇన్‌పుట్‌ఖర్చును తగ్గించడానికి, వ్యవసాయ ఆదాయాన్ని పెంచడానికి వ్యవసాయ సహకారం పొందుతున్నందున రైతు ఉత్పత్తిదారుల సంస్థ ఏర్పాటుకు అదానీఫౌండేషన్ యొక్క చొరవ ప్రశంసించదగిందన్నారు. జిల్లా హార్టికల్చర్ అధికారి, దశరధరామిరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం వివిధ ఉద్యానవన పంటలకు సంబంధించి రైతులకు అవగాహన కల్పించారు. పథకాలు, మండల వ్యవసాయ అధికారి కార్తీక్ రైతులను ఉద్దేశించి మాట్లాడారు. కృష్ణపట్నం ఫార్మర్ ప్రొడ్యూసర్ కంపెనీ లిమిటెడ్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ సిహెచ్ వెంకటేష్ మాట్లాడుతూ అదానీ ఫౌండేషన్, అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ వేరుశెనగ మరియు ఇతర వ్యవసాయ ఉత్పత్తుల ఉత్పత్తిని పెంచడానికి రైతులు తమ క్షేత్ర వ్యవసాయ మద్దతు వ్యవస్థ ద్వారా లబ్ధి చేకూర్చుతున్నామని చెప్పారు. ఇప్పటి వరకు 1000 మంది రైతులను కెఎఫ్‌పిసిఎల్‌లో సభ్యులుగా చేయాలని లక్ష్యంగా పెట్టుకుందని కోశాధికారి షేక్ సఫీ తెలిపారు. అదానీ ఫౌండేషన్ యొక్క సిఎస్ఆర్ (కార్పోరేట్ సోషల్ రెస్పాన్సబిలిటీ) హెడ్ రాజేష్ రంజన్ మాట్లాడుతూ అదానీ కృష్ణపట్నం పోర్ట్ లిమిటెడ్ సిఇఓ జగదీష్ పటేల్ నాయకత్వంలో, అదానీ ఫౌండేషన్ యొక్క దక్షిణ ప్రాంత సిఎస్ఆర్ హెడ్ డాక్టర్ అనిల్ బాలకృష్ణన్ యొక్క మార్గదర్శకత్వంలో, అదానీ ఫౌండేషన్. వివిధ సిఎస్ఆర్ ప్రాజెక్టలను అమలు చేస్తోందన్నారు, వీటిలో ప్రాజెక్ట్ అన్నపూర్ణ ద్వారా రైతులకు ప్రయోజనం చేకూరుతుంది. ఈ కార్య క్రమంలో అరుణ్, వెంకటకృష్ణ బల్లవోలం గ్రామస్తులు పాల్గొన్నారు.






## కేంద్ర హెూంమంత్రి వెంటనే రాజీనామా చేయాలి..

# సిపిఐ నాయకుల నిరసన

**సూళ్లూరుపేట, మేజర్‌న్యూస్:** తిరుపతి జిల్లా సూళ్లూరుపేట పట్టణ ప్రాంతంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద సి పి ఐ పార్టీ ఆధ్వర్యంలో కేంద్ర హెూం మంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని గురువారం పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కమ్యూనిస్టు పార్టీ తిరుపతి జిల్లా కార్యదర్శి చెన్నయ్య , మాట్లాడుతూ పార్లమెంట్ సాక్షిగా రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బిఆర్ అంబేద్కర్ ని కించపరిచే విధంగా వ్యంగంగా మాట్లాడం సిగ్గుచేటున్నారు. డాక్టర బి.ఆర్. అంబేద్కర్ ఆనాడు బడుగు , బలహీన వర్గాల వారు అందరితో సమానంగా ఉండాలని వారి కోసం ప్రత్యేక చట్టాలను అమలు చేసి అగ్రవర్ణాలకు సమానంగా ఉండాలన్న ఉద్యేశ్యంతో చట్టాలను అమలు పరిచే విధంగా చట్టాలను తీసుకురావడం జరిగిందని ఆలాంటి గొప్ప వ్యక్తి రాజ్యాంగ నిర్మాతను అవమాన పరచడం మంచిది కాదని అన్నారు. ఆలాంటి వ్యక్తి భారత దేశానికి హెూం మంత్రిగా కొనసాగే హక్కు లేదని వెంటనే రాజీనామా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పద్మనాభం, అల్లెయ్య, నాగేంద్ర, కార్యకర్తలు, అభిమానులు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల వద్దకే పరిపాలన : ఎమ్మెల్యే నెలవల

## -చెంబేడు లో ఘనంగా రెవిన్యూ సదస్సు

## - ముఖ్య అతిధులుగా పాల్గొన్న ఎమ్మెల్యే

**పెళ్లకూరు మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు ప్రజల వద్దకే పాలనను తీసుకొని వస్తున్నారని సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా. నెలవల విజయ్ శ్రీ అన్నారు. కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఏర్పాటు చేసిన రెవిన్యూ సదస్సు కార్యక్రమం మండల తహసీల్దార్ ద్వారకానాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ రెవిన్యూ సదస్సు కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా సూళ్లూరుపేట నియోజకవర్గ శాసన సభ్యురాలు డా.నెలవల విజయ్ శ్రీ,సూళ్లూరుపేట నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జి నెలవల సుబ్రహ్మణ్యం హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ శ్రీ మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో రైతుల కొరకు ప్రవేశపెట్టిన రీ సర్వే కార్యక్రమం ద్వారా ఎవరు భూములు ఎవరు సర్వే చేసారో తెలియని పరిస్థితి ఉనిందన్నారు.ఎన్నికల ముందు చెప్పిన విధంగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారంలోకి వచ్చిన తరువాత ల్యాండ్ టైట్లింగ్ యాక్ట్ రద్దు చేయడం జరిగిందన్నారు.గత ప్రభుత్వంలో తారుమారు ఐన రెవిన్యూ రికార్డులను సక్రమంగా చేసేదానికి,భూ యాజమానులకు భూ హక్కులు కల్పించడానికి ఈ రెవిన్యూ సదస్సులు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.రెవిన్యూ అధికారులు కూడ పార్టీలకు అతీతంగా రైతులు ఇచ్చిన ప్రతి సమస్యను త్వరగతిన పరిష్కరించాలన్నారు.అదేవిధంగా మండలంలో ఉన్న రైతులు అందరూ



రెవిన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోమండల రెవిన్యూ ఇన్స్పెక్టర్ సంతోషి బాయి,గ్రామ రెవిన్యూ అధికారి రమేష్, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సంచి కృష్ణయ్య, మండల ప్రధాన కార్యదర్శి దేవారెడ్డి నాగేంద్ర ప్రసాద్ రెడ్డి, తెలుగుదేశం పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వేలూరు మురళి కృష్ణ రెడ్డి, నాయకులు దామెర ప్రసాద్ నాయుడు, మల్లి రెడ్డి, సిద్దులయ్య నాయుడు, మస్తాన్ రెడ్డి, మునికృష్ణా రెడ్డి, మధు మోహన్ నాయుడు, మురళి నాయుడు, కెవి నాయుడు, హరి నాయుడు, అక్కరపల్లి మాధవ్ రెడ్డి,తాళ్ల యుగంధర్ గౌడ్,మెరుం చంద్ర,జనసేన యువ నాయకులు తాళ్ల రెడ్డి శ్రీనివాస్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# భూ సమస్యల పరిష్కారం కోసమే రెవెన్యూ సదస్సులు

**- ఆర్ఐ సాయి తేజ**

**నాయుడుపేటటౌన్, మేజర్‌న్యూస్**: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహింస్తున్న గ్రామ రెవెన్యూ సదస్సులు భూ సమస్యలు పరిష్కార వేదికగా వినియోగించుకోవాలని ఆర్ ఐ సాయి తేజ తెలిపారు. గురువారం మండలంలోని చిగురుపాడు, చిగురుపాడు అగ్రహారం గ్రామాల్లో తాసిల్దార్ రాజేంద్ర ఆదేశాల మేరకు రెవెన్యూ సదస్సు నిర్వహించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.గ్రామంలో రీసర్వేతో భూముల కొలతలు తారుమారు కావడం, ఆనలైనలో భూములు ఎక్కువ, తక్కువ నమోదు కావడం వంటి సమస్యలు ఉంటే సదస్సులో అర్జీలు ఇవ్వా లని గ్రామస్థులకు సూచించారు.భూసమస్యలు ఉన్న ప్రతి ఒక్కరు.ఈ రెవెన్యూ సదస్సులో అర్జీలు అందజేయడం ద్వారా వాటిని పరిశీలించి పరిష్కారం మార్గం చూపుతామని తెలిపారు. భూ సమస్యల పరిష్కారం కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఈ కార్యక్రమాన్ని ప్రజలందరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.గ్రామాల్లో నెలకొన్న భూ కొలతల్లోని తేడాలు, సర్వే నెంబర్లు మార్పులు, వారసత్వం పేర్లు నమోదు, సరిహద్దు సమస్య, భూ




విస్తీర్ణంలో తేడాలు, ఈ సర్వే రికార్డుల్లో నమోదైన తప్పులు, కబ్జాలతో ప్రజలు కోల్పోయిన భూములు, అసైన్డ్, చుక్కల భూములు పరాదినం వంటి వాటికి గ్రామంలోని పరిష్కరించేందుకు ఒక చక్కటి వేదిక గ్రామ రెవెన్యూ సదస్సు అని ఆయన తెలిపారు. ఆర్ ఐ సాయి తేజ, విలేజ్ సర్వేయర్ మౌనిక,ఇఓ రవికూమర్, విఆర్వో టీ. శ్రీనివాసులు, అధికారులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోండి :ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం

**సత్యవేడు , మేజర్ న్యూస్:** రెవిన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యలు పరిష్కరించుకోవాలని ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలం పిలుపునిచ్చారు. గురువారం సత్యవేడు మండలం పెద్ద ఈటిపాకంలో నిర్వహించిన రెవెన్యూ సదస్సులో ఎమ్మెల్యే పాల్గొని ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ సదస్సుల ద్వారా మీ గ్రామాలకు వచ్చే అధికారులకు పలు రకాల భూ సమస్యలను అర్జీల రూపంలో అందించాలన్నారు. ఇలా వచ్చే అర్జీలను తప్పక పరిష్కరించాలని ప్రభుత్వం నుండి అధికారులకు ఆదేశాలు ఉన్నాయని ఎమ్మెల్యే స్పష్టం చేశారు. ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే కోరారు. అనంతరం తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు ఎమ్మెల్యే సమక్షంలో నిర్వహించారు. అక్కడనుండి స్థానిక బిసి గురుకుల పాఠశాలకు ఎమ్మెల్యే చేరుకొని మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు. అనంతరం విద్యార్థులతో కలిసి ఎమ్మెల్యే మధ్యాహ్నం భోజనం రుచి చూశారు. ప్రతిరోజు ఇదే విధంగా నాణ్యమైన భోజనాన్ని విద్యార్థులకు అందించాలని పాఠశాల ప్రిన్సిపాల్ కు ఎమ్మెల్యే సూచించారు. అద్వానంగా ఉన్న మరుగుదొడ్లను అపోలో కంపెనీ దాతృత్వంతో మరమ్మత్తు పనులు చేసే విధంగా ఎమ్మెల్యే చర్యలు చేపట్టారు. అపోలో ప్రతినిధి సాయిబాబా ఈ కార్యక్రమంలో పాల్గొని మరుగుదొడ్ల మరమ్మత్తు పనులు త్వరితగతిన పూర్తి చేస్తామని స్పష్టం చేశారు. తన కోరిక మేరకు గురుకుల పాఠశాల మరుగుదొడ్ల మరమ్మత్తు కు అంగీకరించిన అపోలో యాజమాన్యానికి ఎమ్మెల్యే కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, ప్రజాప్రతినిధులు, తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# గ్రామీణులకు బ్యాంకులు పట్ల అవగాహన ఉండాలి

**రామచంద్రపురం మేజర్ న్యూస్ :** గ్రామీణ ప్రాంత ప్రజలకు బ్యాంకులు పట్ల అవగాహన కలిగి ఉండాలని ఆర్బిఐ ఎటిఎం పూర్ణిమ అన్నారు. గురువారం వెలుగు కార్యాలయంలో సప్తగిరి గ్రామీణ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్థిక అక్షరాస్టపై



అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క రైతు బ్యాంకు ఖాతాలను కలిగి ఉండాలన్నారు. బ్యాంకులు తక్కువ వడ్డీకి రుణాలు అందజేస్తారని ఈ అవకాశాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. రైతులకు సేవలందించడానికి బ్యాంకర్లు ముందుంటారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎల్ డి ఎం, చీఫ్ మేనేజర్ విశ్వనాథరెడ్డి, ఎఫ్ ఎల్ సి తిరుపతి రీజన్ అధికారి జయశంకర్, రామచంద్రాపురం సప్తగిరి గ్రామీణ బ్యాంక్ మేనేజర్ రాధాకృష్ణ, ఏపీఎం గురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

# శ్రీకాళహస్తి నియోజకవర్గం పీహెచ్సీ డాక్టర్లు. మెడికల్ సిబ్బందితో సమీక్ష

**- శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి**

**శ్రీకాళహస్తి మేజర్ న్యూస్:** శ్రీకాళహస్తి నియోజకవర్గం శాసన సభ్యులు బొజ్జల సుధీర్ రెడ్డి ప్రభుత్వ ఏరియా ఆసుపత్రి సూపర్డెంట్. పీహెచ్సీ డాక్టర్లతో గురువారం సమావేశం కావడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీకాళహస్తి నియోజకవర్గంలో పేదవారికి మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యంగా పనిచేయాలని దానికి తగిన ప్రణాళికలు రూపొందించాలని ఆదేశించారు.



# కాణిపాకం ఆలయంలో నాగదేవతలు వద్ద మారేడు మొక్క నాటిన ఆలయ ఈవో

**ఐరాల,(మేజర్ న్యూస్):** కాణిపాకం స్వయంభూ శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి అను బంద ఆలయ మైన సిద్ధి బుద్ధి సమేత శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి అద్దాల మేడ వెనుకు భాగంలో ఉన్న నాగ దేవతల వద్ద గురువారం సాయంత్రం ఆలయ ఈవో చేతులు మీదగా మారేడు మొక్క నాటి ప్రత్యేక పూజలు చేసి నీరుపోశారు. ఈకార్యక్రమంలో ఆలయ సూపర్ డెంట్లు వాసు,కోదండపాణి, టెంపుల్ ఇన్ స్పెక్టర్ చిట్టిబాబు తదితరులు పాల్గొన్నారు.

# మన చిత్తూరు అభివృద్ధే.. మన అభివృద్ధి

**రోడ్లు అభివృద్ధి చెందితేనే... నగరం అభివృద్ధి చెందుతుంది**

**అందరూ కలిసి వస్తేనే.. చిత్తూరు అభివృద్ధి**

**హైరోడ్ భూములకు పరిహారం టీడీఆర్.. ఏది ఉత్తమమో అదే చేస్తాం**

**సీఎం దృష్టికి తీసుకెళ్లి ప్రత్యేక ప్యాకేజీ తెచ్చేలా కృషి చేస్తాం**

**త్యాగం చేసిన వారికి తగిన న్యాయం చేస్తాం**

**జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్**

**నగరంలో రోడ్ల విస్తరణపై స్థల యజమానులు, ప్రజలు, ప్రజా సంఘాలతో సమన్వయ సమావేశం**




**చిత్తూరు అర్బన్, మేజర్‌న్యూస్:** నగరంలో రోడ్ల విస్తరణ సందర్భంగా నిజాయితీగా పూర్తిగా స్థలాలను నష్టపోయే బాధితులకు పూర్తి భరోసా ఇస్తామని, ప్రభుత్వం నుంచి తగిన న్యాయం జరిగేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ సమిత్ కుమార్, చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ స్పష్టం చేశారు. నగరంలో హై రోడ్డు, గిరింపేట రోడ్ల విస్తరణకు సంబంధించి సంబంధిత యజమానులు, హై రోడ్డు అసోసియేషన్, ప్రజా సంఘాలు, వివిధ పార్టీల నేతలు, యువత, కాలనీ అసోసియేషన్లతో ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ అధ్యక్షతన ప్రత్యేక సమన్వయ సమావేశం నిర్వహించారు. సమావేశానికి జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, సంయుక్త కలెక్టర్ విద్యాధరి, మేయర్ ఎస్.అముద, ట్రైనీ కలెక్టర్ హిమవంశీ, ఇన్చార్జి కమిషనర్ వెంకట్రామిరెడ్డి, సహాయ కమిషనర్ అవినేని ప్రసాద్, చుడా చైర్ పర్సన్ కె.హేమలత, డిప్యూటీ మేయర్ రాజేష్ కుమార్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ బీఎన్ రాజసింహులు, మాజీ ఎమ్మెల్యే ఎఎస్ మనోహర్ తదితరులు హాజరయ్యారు. సమన్వయ సమావేశంలో భాగంగా రోడ్డు విస్తరణ సందర్భంగా స్థలాలను నష్టపోతున్న బాధితుల అభిప్రాయాలు, వినతులను జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్, ఎమ్మెల్యే గురజాల జగన్ మోహన్ సావధానంగా విన్నారు. బాధితులు వెలిబుచ్చిన సందేహాలను, అపోహలను, భయాందోళనలపై ఎమ్మెల్యే అప్పటికప్పుడే సవివరంగా సమాధానాలు చెప్పి వారికి భరోసా ఇచ్చారు. వారి సందేహాలను నివృత్తి చేశారు. బాధితులకు ఉన్న ఆందోళనలను తొలగించే ప్రయత్నం చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సుమిత్ కుమార్ మాట్లాడుతూ రోడ్ల విస్తరణలో ప్రధానంగా ఒకటి స్థలాలు, జీవనోపాధి కోల్పోవడం, మరొకటి పరిహారం ఏ రూపంలో ఇవ్వాలనే రెండు అంశాలు ఉన్నాయని వీటిపై స్పష్టత ఇస్తామన్నారు. చిత్తూరు చుట్టూ జాతీయ రహదారులు, ఎక్స్ప్రెస్ హైవేల నిర్మాణాలు జరుగుతున్నాయని ఈ పరిస్థితుల్లో చిత్తూరు నగరంలో రోడ్లు విస్తరణ చేసి అభివృద్ధి చేయాల్సిన అవసరం ఉందన్నారు. నగరంలో సరైన డ్రైనేజీ వ్యవస్థ, రోడ్లు లేకపోవడం వల్ల అభివృద్ధిలో వెనకబడే అవకాశం ఉన్నందున... వీటిని అధిగమించేందుకు ప్రజల సహకరించాలన్నారు. జిల్లాలో జరుగుతున్న హైవేల నిర్మాణంలో భూములు కోల్పోయిన రైతులకు పరిహారం ఇచ్చామనే విషయాన్ని గుర్తు చేశారు. ఇదే తరహాలో రోడ్డు విస్తరణలో.. బాధితులకు పరిహారం ఏ విధంగా ఇవ్వాలి అనే అంశాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు. టీడీఆర్ బాండ్లపై అపోహలు వద్దని ఇటీవల రోడ్ల విస్తరణ చేపట్టిన చాలా నగరాల్లో ఈ విధానాన్ని అమలు చేసినట్లు చెప్పారు. ఎమ్మెల్యే గురుజాల జగన్ మోహన్ మాట్లాడుతూ రోడ్ల విస్తరణ కారణంగా స్థలాలు కోల్పోయే వారి ప్రతి ఒక్కరి ఆవేదనను వింటామని, నిజాయితీగా పూర్తిగా నష్టపోయే వారిని ప్రత్యక్షంగా కలిసి వారికి ఏ విధమైన న్యాయం చేయగలమో వివరిస్తాన్నారు. నగరంలో 100 అడుగుల రోడ్డు విస్తరణ జరిగితే భూముల విలువ పెరుగుతుందని.. వ్యాపార అవకాశాలు పెరిగి అభివృద్ధి వేగంగా పుంజుకొని ఉపాధి అవకాశాలు లభిస్తాయన్నారు. ఎక్కడా ఎవరి దగ్గర నుంచి బలవంతంగా భూములు లాక్కుంటామని ఆందోళన వద్దని.. చిత్తూరు అభివృద్ధికి ప్రతి ఒక్కరూ సహకరించాలన్నారు. రోడ్ల విస్తరణ కోసం త్యాగాలు చేసే ప్రతి ఒక్కరికి తగిన న్యాయం చేస్తామని.. పరిహారం విషయంలో ముఖ్యమంత్రి ని కలిసి, వీలైతే ముఖ్యమంత్రి ని ఇక్కడికి ఆహ్వానించి ప్రత్యేక ప్యాకేజీ ద్వారా న్యాయం చేసేందుకు కృషి చేస్తానన్నారు. టిడిఆర్ పరిహారంపై అపోహలను నివృత్తి చేస్తామన్నారు. మన ఊరు.. మన అభివృద్ధి నినాదంతో ప్రజలు ముందుకు వచ్చి చిత్తూరు అభివృద్ధికి సహకరించాలన్నారు. నిజాయితీగా నష్టపోయే వారిని గుర్తించేందుకు హైరోడ్ అసోసియేషన్, అధికారులతో కలిసి ప్రత్యేక కమిటీని ఏర్పాటు చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. రోడ్ల విస్తరణలో పూర్తిగా ఇల్లు కోల్పోయే వారికి టిడ్కో తరహా గృహాలు నిర్మించేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి చర్చిస్తామన్నారు. బాధితులకు పూర్తి అండగా ఉంటామని భరోసా ఇస్తున్నట్లు ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాసులు, ఎంహెచ్వో డా. లోకేష్, వేము ఇంజనీరింగ్ కళాశాల కరస్పాండెంట్ చంద్రశేఖర్, హైరోడ్ అసోసియేషన్ సభ్యులు, సంతపేట డెవలప్మెంట్ కమిటీ సభ్యులు, వివిధ పార్టీల ప్రతినిధులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, యువత, మహిళలు పాల్గొన్నారు.






## హెూం మంత్రి అమిత్‌షాని వెంటనే తొలగించాలి

**తిరుపతి రెవెన్యూ, మేజర్‌న్యూస్:** పార్లమెంటరీ సమావేశంలో షాడో హెూం మంత్రి అమిత్ షా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని అవహేళన చేస్తూ,అవమాన పరుస్తూ చేసిన ప్రసంగాన్ని తీవ్రంగా వ్యతిరేకిస్తూ ఈరోజు తిరుపతి ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేయటం జరిగింది. భారత రాజ్యాంగంపై ప్రమాణం చేసి పార్లమెంట్లో అడుగు పెట్టిన అమిత్ షా సిగ్గు లేకుండా ఈలాంటి మాటలు మాట్లాడడం హే యమైన చర్య, భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం గౌరవం ఉన్న ప్రధానమంత్రి నరేంద్ర మోడీ అమిత్ షాని వెంటనే పార్టీ నుండి బహిష్కరించాలి, మరియు మంత్రి పదవి నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తున్నాము అమిత్ షాపై దేశద్రోహం కింద కేసు పెట్టి భారత ప్రాథమిక సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎస్సీ ఎస్టి అట్రాసిటీ కేసు పెట్టి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తున్నాము. ఈ కార్యక్రమంలో హాజరైనటువంటి నాయకులను పోలీసులు అక్రమంగా అరెస్టు చేసి తిరుపతి ఈస్ట్ పోలీస్ స్టేషన్‌లో మధ్యాహ్నం వరకు ఉంచి విడిచి పెట్టడం జరిగింది. అగ్రకుల పోలీసులు యొక్క ఈ దుశ్చర్యను ప్రజా సంఘాల ఐక్యవేదిక తీవ్రంగా ఖండిస్తుంది. ఈ కార్యక్రమంలో డాక్టర్ పరమశివన్, ప్రసాద్ రావు, అంజయ్య,ధన శేఖర్, ప్రభాకర్, మురళి, ఇంద్రముని, పెంచులయ్య, గిరి, బిట్టు, సదాశివ, దళిత ప్రజా సంఘాల ఐక్య వేదిక నాయకులు పాల్గొన్నారు.

